ANDHRA JYOTI Vijayawada Regd. No. H 643 ★★ Telephone: 4340

శివాకమ్మనియత్‌కార్పొరేషన్
వైష్ణవరోడ్డు, గుంటూరు
డీలర్లు:
ఉమ్మడి బీరువాలు, ఇనుప పెట్టెలు
ఈస్టీలుతో ఫర్నిచరు
ఆఫీసు ఫర్నిచరు
గృహోపకరణములు
ఫ్యాన్లు
ఫోన్ 356, ఆఫీస్ 1826 (రెస్) GEMINI

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

మీ కుటుంబంలో అందరికీ కావలసిన అన్నిరకముల వస్త్రాలకు
మెహర్ క్లాత్ షాప్
ఏలూరు రోడ్ విజయవాడ 2.
ఫోన్ 4134 మరియు 5948

సంపుటి 7 :: సంచిక 355 | విజయవాడ, జూన్ 28, 1967 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

చైనీయుల ధిక్కారానికి రంగూన్ పౌరుల శాస్తి

ఉత్తరువులను నిర్లక్ష్యంచేసి మావో బ్యాడ్జీలను ధరించినవారికి దేహశుద్ధి

రాయబారి కార్యాలయంపై కూడా ముట్టడి

సోమవారం రాత్రి జరిగిన సంఘటనలలో 17మందికి గాయాలు : 13కారులకు నిప్పు

రంగూన్, జూన్ 27—

దాదాపు రెండు వేలమంది బర్మా పౌరులు నిన్నరాత్రి ఇక్కడి చైనా దౌత్య కార్యాలయంపై దాడిచేశారు.

అధికారుల ఉత్తరువులను ఉల్లంఘించి మావో బ్యాడ్జీలు ధరించిన చైనా విద్యార్థులు పట్టరాని పట్ల కోపోద్రిక్తులైన జన సమూహం కొంతమంది చైనీయులకు శాస్తి చేశారు. ఈ సందర్భంలో జరిగిన సంఘటనలలో 17 మంది గాయపడినారు. 13 కార్లకు నిప్పుపెట్టారు.

చైనా వ్యతిరేక ప్రదర్శకులు 13 కార్లకు నిప్పు పెట్టారని, మరి 28 కారులను ధ్వంసం చేశారని వీటిలో ఒక పైకి శకటం అధికారి కారు కూడా కలదని అధికారులు తెలియచెస్తున్నారు.

నగరంలో చైనీయులు నివసిస్తున్న పేటకు రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. వీధులలో వున్న ప్రజలను పోలీసులు చెదరగొడుతున్నారు.

"కొద్దిమంది ప్రజల చేతలవల్ల రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినరాదని అధికారులు లౌడ్‌స్పీకర్ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు

ఒక చైనా స్కూలిపై మావో పేటంగు బ్యాడ్జీలు ధరించిన విద్యార్థులకు, బర్మా విద్యార్థులకు మధ్య సంఘర్షణ జరిగినదని తంగా చైనా వ్యతిరేక అల్లరి చెలరేగింది.

అది రబ్బర్ బ్యాడ్జీ. స్కూలు బ్యాడ్జీలు తప్ప ఇతర బ్యాడ్జీలను ఉపయోగించరాదని విద్యార్థులకు అధికారులు ఆదేశించారు.

మావో బ్యాడ్జీ ధరించరాదన్న ఉత్తర్వులు ఉల్లంఘించి మావో బ్యాడ్జీలు ధరించిన విద్యార్థులను చూడాలని అసమంజసంగా కోరిడంతో ఉద్రిక్తత పారంభమైంది.

అక్కడికి చేరుకున్నజనసమూహంపై చీమలపై రాళ్ళు వర్షం ప్రారంభించారు అక్కడ వున్న ఏదిదారు స్కూలులోకివెళ్ళి తలదాచుకున్నారు.

జన సమూహంలో మావో బ్యాడ్జీ ధరించిన ఒక యువతి బట్టలు తొలగించి దాడికి అంగీకరించక పోవడంతో ఆమెపైకూడా దాడి చేశారు దాడితో అమెను పోలీసులు సురక్షిత ప్రదేశానికి తీసుకొని వెళ్ళారు.

ఇదంతా వివాదానికి దిగిన ముగురు చైనీయులను దావగొట్టారు.

ఎలాగైనా చైనీయులను, ఒక బర్మా పౌరుని పోలీసు కారులో ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు.

ఆ తర్వాత ప్రజలు స్కూలి గేటుగుండా లోపలికి వెళ్ళి చైనీయ ధ్వంసం చేసి స్కూలు భవనంపైకి రాళ్ళుదూరారు. అయితే పాఠశాలలో వున్న విద్యార్థులపై దాడిచేయలేదు.

ఆ గుంపు విద్యార్థులను దగరకు వెళ్ళకుండా సుమారు ఎనిమిదిగంటల సేపు నిరోధించినవి. ఎది ప్రక్కనుంచి పోలీసులు. సైనికులు వచ్చి స్కూలు వెలుపల పరిస్థితి అదుపులో పెట్టడానికి యత్నించారు.

స్కూలు ఆవరణలో 15 నిమిషాలుపున, తర్వాత ఆ జనసమూహం చైనా దౌత్య కార్యాలయంపైకి మరిలింది.

17 మందికి గాయాలు

గతరాత్రి జరిగిన అల్లర్లవల్ల అరుగురు చైనీయులతోసహా 1 మందికి అస్పత్రిలో చేర్చినట్లు కాబోయిన తెలియచేస్తున్నట్లు.

జాతీయంచేయబడిన ఏడు చైనాస్కూల్స్‌ను మూసివేయబడినట్లు అధికారులు చెప్పారు.

జనసమూహం మూడు చైనీయుల భవనాలను తగులబెట్టారు. ఒకచైనా వార్తాసంస్థ కార్యాలయంలోకి ప్రవేశించడానికి కూడా యత్నించారు.

ఉరవసరా రెండువందలమంది చైనీయులు పైకాయింపువుమ్మే జరిపిన స్కూలిపై పెట్రోలు బాంబులు విసిరారు. దాదాపు అయిదువేల మంది బర్మాపౌరులు గుమిగూడారు

మావో బ్యాడ్జీలు ధరించి అయిదుగురు బాలురు స్కూలికువచ్చి విద్యార్థులను చూడాలని అసమంజసంగా కోరిడంతో ఉద్రిక్తత పారంభమైంది.

అక్కడికి చేరుకున్నజనసమూహంపై చీమలపై రాళ్ళు వర్షం ప్రారంభించారు అక్కడ వున్న ఏదిదారు స్కూలులోకివెళ్ళి తలదాచుకున్నారు.

జన సమూహంలో మావో బ్యాడ్జీ ధరించిన ఒక యువతి బట్టలు తొలగించి దాడికి అంగీకరించక పోవడంతో ఆమెపైకూడా దాడి చేశారు దాడితో ఆమెను పోలీసులు సురక్షిత ప్రదేశానికి తీసుకొని వెళ్ళారు.

ఇదంతా వివాదానికి దిగిన ముగురు చైనీయులను దావగొట్టారు.

ఎలాగైనా చైనీయులను, ఒక బర్మా పౌరుని పోలీసు కారులో ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు.

ఆ తర్వాత ప్రజలు స్కూలి గేటుగుండా లోపలికి వెళ్ళి చైనీయ ధ్వంసం చేసి స్కూలు భవనంపైకి రాళ్ళుదూరారు. అయితే పాఠశాలలో వున్న విద్యార్థులపై దాడిచేయలేదు.

ఆ గుంపు విద్యార్థులను దగరకు వెళ్ళకుండా సుమారు ఎనిమిదిగంటల సేపు నిరోధించినవి. ఎది ప్రక్కనుంచి పోలీసులు. సైనికులు వచ్చి స్కూలు వెలుపల పరిస్థితి అదుపులో పెట్టడానికి యత్నించారు.

స్కూలు ఆవరణలో 15 నిమిషాలుపున, తర్వాత ఆ జనసమూహం చైనా దౌత్య కార్యాలయంపైకి మరిలింది.

17 మందికి గాయాలు

గతరాత్రి జరిగిన అల్లర్లవల్ల అరుగురు చైనీయులతోసహా 1 మందికి అస్పత్రిలో చేర్చినట్లు కాబోయిన తెలియచేస్తున్నట్లు.

జాతీయంచేయబడిన ఏడు చైనాస్కూల్స్‌ను మూసివేయబడినట్లు అధికారులు చెప్పారు.

జనసమూహం మూడు చైనీయుల భవనాలను తగులబెట్టారు. ఒకచైనా వార్తాసంస్థ కార్యాలయంలోకి ప్రవేశించడానికి కూడా యత్నించారు.



తిరిగి "తోడేలు-మేక" కథ

తాము కృష్ణానదికి ఎగువలోవున్నా, దిగువలోగల ఆంధ్రప్రదేశ్ ఆనదీజలాల విషయంలో దురాశలకు పోతున్నట్టు మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఆరోపిస్తున్నాయి.

గ్రామోద్యోగుల వ్యవస్థను క్రమబద్ధం చేసే సమస్య

మూడు నెలలలో నియమావళికి తుదిరూపమని అసెంబ్లీలో మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 27—

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో కూడా గ్రామాధికారులు, వతన్‌దారుల వంశపారంపర్యపు హక్కును గుర్తించకూడదని ప్రభుత్వం గైకొన్ననిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ, మున్ముందు వారి నియామకాలను క్రమబద్ధంచేసి, ఈ వ్యవస్థను సక్రమ పద్ధతిలో పెట్టడానికి వుద్దేశించిన నియమావళి మూడునెలలలో తుది రూపం పొందగలదని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు ప్రకటించారు.

రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రాజేశ్వరరావు ప్రతిపాదించిన ఒక శాస్త్ర అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ, ప్రస్తుతం గ్రామాధికారుల నియామకాలు కార్యాలకి ప్రాతిపదిక పైకి జరుగుతున్నదనీ అవి వివాదంగావున్న పరిస్థితి వాస్తవమేనని మంత్రి అంగీకరించారు.

సుమారు కోట్ల కొద్ది సంవత్సరాలక్రితం ఇచ్చిన తీర్పుప్రకారం ఆంధ్రప్రదేశంలో గ్రామోద్యోగుల వంశపారంపర్యపుహక్కు కొల్పోయారని, అదేప్రకారం తెలంగాణాలోకూడా ఈ హక్కును పరిరక్షించకూడదని ప్రభుత్వం నిర్ణయించినదని శ్రీ రాజు అన్నారు.

ఏప్రిల్ 11 వ తేదీ నుంచి వతన్‌దారులు చేస్తున్న పని నిలుపుదల ఉద్యమం గురించి ప్రస్తావించి ఎనిమిది కోరికలలో చాలావరకు పట్టాపనం ప్రతిపక్షాలకి సమర్పించారని మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రాంతంలో నికర జీతంతో పని చేసేవారికి తెలంగాణా ప్రాంతంలో కొత్త బైలు మరియు "స్కేలు" ప్రకారం పని శిస్తులో కలుపనన్నతో పనిచేసే వారి ఆదాయం మధ్య తారతమ్యం వున్నమాట యదార్థమేనని అయితే అక్కడ ఇబ్బందుల వల్ల ప్రభుత్వం ప్రస్తుతం ఏమీ చేయజాలదని మంత్రి అన్నారు.

అదనపు భూమిశిస్తు జటం రద్దుచేస్తూ సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా ఎస్.ఎ. వసూలు లేకపోవడం వల్ల తమ ఆదాయం పోతుందని వతన్‌దారులు చేసిన విజ్ఞప్తి పాడు భూతిలో పరిశీలించి వారికి "సెట్ ఫరంగా కొంత ఆదాయం" కల్పించడానికి ప్రయత్నం చేయగలమని ఆయన అన్నారు.

దీని దినం వని భారం పెంచుతున్న విషయం ప్రస్తావించి అదనపు ఎక్కి అదనపు జీతం అడగకూడదంటూ మంత్రులు కలెక్టర్లు గ్రామోద్యోగులు రాత్రిం బవళ్ళు పనిచేసే ఉద్యోగులని, వారు అదనపు జీతాలు అడగకూడదని మంత్రి తమక్కరించారు. ఇది గౌరవ ప్రదమైన వృత్తి అనే విషయంకూడా ఆయన ప్రస్తావించారు.

తెలంగాణా ప్రాంతంలో వంశపారంపర్యపు హక్కు కోల్పోయిన వారికి తగిన పరిహారం ఈ విధంగా చెల్లించాలనే విషయం సమయంవచ్చినపుడు పరిశీలించబడుతుంది.

చిన్న తరహా గ్రామాధికారులు పరిహారం

(మిగతా 6 వ పేజీలో)

'ప్రభుత్వం దివాళాకోరు విధానాలు'

బడ్జెట్టుపై అసెంబ్లీ చర్చలో సభ్యుల విమర్శ

సవరించిన భూమిశిస్తువిధానం సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా లేదని స్వతంత్రపార్టి నాయకుడు శ్రీ గౌతులచ్చన్న అభిప్రాయం

(ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జూన్ 27—

ప్రతిపక్ష సభ్యులు "ప్రభుత్వం దివాలాకోరు విధానాలు"పై తీవ్ర మైన దాడి చేయడంతో నేడు శాసన సభలో బడ్జెట్టుపై చర్చ ప్రారంభమైంది ఈ చర్చ అయిదు రోజులపాటు జరుగుతుంది.

తమ ఉత్పత్తిచేసుకొనడానికి ఎన్నులు వసూలు చేయవలసిన అవసరం లేదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న వాదించారు.

తీవ్రమైన నష్టాలంతో కూడిన హామీధోరణితో నడిచే తమ ప్రభుత్వంలో శ్రీలచ్చన్న "ఒక్కరు మహాపాతకాలనుంచి ప్రజలకు మోక్షంలేదు" అన్నారు.

"అధికారంలో వున్నవారు శిక్షకు గురికావాలా"ని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వం ఎల్లప్పుడూ అదాయానికి మించి ఖర్చుచేస్తూనే వున్నదని, వారు ధనసాగర్‌కు అదిలో 95 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అందనా వేయగా ఇప్పుడు 152 కోట్లవరకు వ్యయం కావచ్చునని తేలిందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం తలపెట్టిన అదనపు శిస్తును వ్యతిరేకించి శ్రీ లచ్చన్న సుప్రీం కోర్టు పేర్కొన్న లోపాలను పరిచేయవలసిన ఇది కూడా తిరిగి న్యాయస్థానాల చేతకొట్టి వేయబడగలదని హెచ్చరించారు.

ప్రభుత్వం ఇటీవల జరిపిన సర్వే, రిసెటిల్‌మెంట్. ఈ విషయమై పట్టాదారులకు నోటీసులు జారీచేయడం కారణంగా "ఏకపక్షంగా" జరిగినట్టిది మాత్రమేనని ఆయన చెప్పారు.

"ఈ రెవిన్యూ గందరగోళమంతా మీరు కొని తెచ్చుకున్న తప్పిదం. ప్రక్క మన్న మైసూరు (కాంగ్రెసుప్రభుత్వం) భూమిమీద ఎన్ను రద్దు చేస్తా మంటుంటే మీరేమో కోర్టు రద్దుచేసిన పన్నునుకూడా మళ్ళాతెచ్చి మా నెత్తిమీద రుద్దుతా మంటున్నారు" అని శ్రీ లచ్చన్న అన్నారు."

ఇదివరకు ఇచ్చిన సవరణలకు ఎన్నులు వసూలు చేయవలసిన అవసరం లేదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న వాదించారు.

తీవ్రమైన నష్టాలంతో కూడిన హామీధోరణితో నడిచే తమ ప్రభుత్వంలో శ్రీలచ్చన్న "ఒక్కరు మహాపాతకాలనుంచి ప్రజలకు మోక్షంలేదు" అన్నారు.

"అధికారంలో వున్నవారు శిక్షకు గురికావాలా"ని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వం ఎల్లప్పుడూ అదాయానికి మించి ఖర్చుచేస్తూనే వున్నదని, వారు ధనసాగర్‌కు అదిలో 95 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అందనా వేయగా ఇప్పుడు 152 కోట్లవరకు వ్యయం కావచ్చునని తేలిందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం తలపెట్టిన అదనపు శిస్తును వ్యతిరేకించి శ్రీ లచ్చన్న సుప్రీం కోర్టు పేర్కొన్న లోపాలను పరిచేయవలసిన ఇది కూడా తిరిగి న్యాయస్థానాల చేతకొట్టి వేయబడగలదని హెచ్చరించారు.

ప్రభుత్వం ఇటీవల జరిపిన సర్వే, రిసెటిల్‌మెంట్. ఈ విషయమై పట్టాదారులకు నోటీసులు జారీచేయడం కారణంగా "ఏకపక్షంగా" జరిగినట్టిది మాత్రమేనని ఆయన చెప్పారు.

"ఈ రెవిన్యూ గందరగోళమంతా మీరు కొని తెచ్చుకున్న తప్పిదం. ప్రక్క మన్న మైసూరు (కాంగ్రెసుప్రభుత్వం) భూమిమీద ఎన్ను రద్దు చేస్తా మంటుంటే మీరేమో కోర్టు రద్దుచేసిన పన్నునుకూడా మళ్ళాతెచ్చి మా నెత్తిమీద రుద్దుతా మంటున్నారు" అని శ్రీ లచ్చన్న అన్నారు."

ఇదివరకు ఇచ్చిన సవరణలకు ఎన్నులు వసూలు చేయవలసిన అవసరం లేదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న వాదించారు.

తీవ్రమైన నష్టాలంతో కూడిన హామీధోరణితో నడిచే తమ ప్రభుత్వంలో శ్రీలచ్చన్న "ఒక్కరు మహాపాతకాలనుంచి ప్రజలకు మోక్షంలేదు" అన్నారు.

"అధికారంలో వున్నవారు శిక్షకు గురికావాలా"ని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వం ఎల్లప్పుడూ అదాయానికి మించి ఖర్చుచేస్తూనే వున్నదని, వారు ధనసాగర్‌కు అదిలో 95 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అందనా వేయగా ఇప్పుడు 152 కోట్లవరకు వ్యయం కావచ్చునని తేలిందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం తలపెట్టిన అదనపు శిస్తును వ్యతిరేకించి శ్రీ లచ్చన్న సుప్రీం కోర్టు పేర్కొన్న లోపాలను పరిచేయవలసిన ఇది కూడా తిరిగి న్యాయస్థానాల చేతకొట్టి వేయబడగలదని హెచ్చరించారు.

ప్రభుత్వం ఇటీవల జరిపిన సర్వే, రిసెటిల్‌మెంట్. ఈ విషయమై పట్టాదారులకు నోటీసులు జారీచేయడం కారణంగా "ఏకపక్షంగా" జరిగినట్టిది మాత్రమేనని ఆయన చెప్పారు.

"ఈ రెవిన్యూ గందరగోళమంతా మీరు కొని తెచ్చుకున్న తప్పిదం. ప్రక్క మన్న మైసూరు (కాంగ్రెసుప్రభుత్వం) భూమిమీద ఎన్ను రద్దు చేస్తా మంటుంటే మీరేమో కోర్టు రద్దుచేసిన పన్నునుకూడా మళ్ళాతెచ్చి మా నెత్తిమీద రుద్దుతా మంటున్నారు" అని శ్రీ లచ్చన్న అన్నారు."

అహమ్మదాబాద్‌లో 80 మందిప్రదర్శకుల నిర్బంధం

కాలేజి ఫీజులు పెంచినందుకు నిరసనగా హర్తాల్

అహమ్మదాబాద్, జూన్ 27— కాలేజీలలో ఫీజులు పెంచడానికి నిరసనగా ఇక్కడ జరుగుతున్న హర్తాల్ రెండవ రోజున ఉద్రిక్తులైన విద్యార్థులు రాళ్ళురువ్వడం మొదలైన దౌర్జన్య చర్యలకుదిగి స్కూళ్ళను, కాలేజీలను మూసి వేయించడం దృష్ట్యా సుమారు 80 మందిని నిర్బంధంలోకి తీసుకోవడం జరిగింది.

ఇదరు విద్యార్థి నాయకులు శ్రీ కె. బి. పటేల్, శ్రీ నాజరీ కురేషీ ఈ సందర్భంలో అరెస్టయ్యారు.

నగరంలో ఎక్కువ భాగం స్కూళ్ళు, కాలేజీలు తెరవబడ్డాయి. అయితే వాటికి విద్యార్థులు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. కొన్ని స్కూళ్లు, కాలేజీలు మూసివేయబడ్డాయి.

ప్రధాని కోసిగిన్ హవానా ఆగమనం

విమానాశ్రయంలో కాస్ట్రో ప్రభృతుల స్వాగతం

హవానా, జూన్ 27 — క్యూబాప్రధాని కాస్ట్రోతో చర్చలు జరిపే నిమిత్తం సోవియెట్ ప్రధాని కోసిగిన్ నిన్న ఇక్కడకు వచ్చారు.

ఆయనకు హవానా విమానాశ్రయంలో ప్రధాని కాస్ట్రో, క్యూబా ప్రెసిడెంట్ ఆస్వాల్డో డోర్టికాగ్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

విమానాశ్రయానికి వచ్చిన దేశాల వక్తి కల వారిని అనుమతించలేదు.

క్యూబావచ్చిన తొలి సోవియెట్ ప్రధాని కోసిగిన్‌కు స్వాగతం చెప్పడానికి వచ్చిన వారిలో తూర్పు యూరోపియన్ దేశాల దౌత్యోద్యోగులు కూడా వున్నారు.

విమానాశ్రయం నుంచి డాక్టరీ కాస్ట్రో ప్రధాని కోసిగిన్‌లు ఎవరికి తెలియని ప్రదేశానికి వెళ్ళారు.

కోసిగిన్ రాక క్యూబన్‌లను ఆశ్చర్యచకితుల్ని చేసింది. కోసిగిన్ రాకను గురించి ముందుగా రేడియోలోగాని, టెలివిజన్‌లోగాని ఎట్టి ప్రకటన వెలువడలేదు.

తున్నప్పుడు పరానాయకుడు ఒక ప్రకటన చేయాలని శ్రీ లచ్చన్న సూచించారు.

తాను చెప్పిన సమాచారం వార్తాపత్రికల ద్వారానూ చెప్పినదని, పరానాయకుడు ఈ విషయంలో తనకెట్టి సమాచారం ఇవ్వలేదని స్పీకర్ చెప్పారు.

పి.డి.పి. ముఖ్యమంత్రి పారీయేనని ప్రజలలో అభిప్రాయం కలదని శ్రీ పి.వి. కె. రావు అన్నారు.

ముఖ్యమంత్రి అంతట శ్రీ పి.వి.కె రావు కూడా తన వారికి చెందినవారే ననగా, ఆ పక్షం దు వెంటనే "అదుపు నష్టం ప్రకటన"కు ముఖ్యమంత్రిపై పరా హక్కుల సమస్యను లేవదీస్తానని ఎదురుదెబ్బకొట్టారు

అసెంబ్లీలో ఛలోక్తులు

హైదరాబాద్, జూన్ 27— శ్రీ వాగి కెడి గారితో పీ.డబ్లు: ఓడిపోయినవాడు ఎదుకు ఎనికి రారని మీ ఉద్దేశ్యమా?

స్పీకర్: ఎన్నికలలో ఎన్నో పేర్లు వస్తుంటాయి ఎంతోమంది మంత్రులు అయిపోయారు సచివులలో

శ్రీ టి. లచ్చన్న: ఓడిపోయిన వారిని ఓడార్చడం కోసం ఉద్యోగాలు ఇస్తున్నారా?

స్పీకర్: ప్రశ్న వెయ్యండి గాని, మంత్రి గారిని భయపెట్టకండి

ఉత్తరప్రదేశ్‌లో భూమిశిస్తు రద్దు

ముఖ్యమంత్రి చరణ్ సింగ్ ప్రకటన

లక్నో జూన్ 27— ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ భూమిశిస్తును రద్దుచేయాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు

రాష్ట్ర బడ్జెట్ చర్చ జరిగే సందర్భంలో తీర్మానం కలిగించుకొని. భూమి శిస్తు రద్దు వల్ల ప్రభుత్వానికి వచ్చే నష్టాలు భరించేందుకు తాము ప్రభుత్వం వ్యవసాయ ఆదాయాలపై పన్ను బిల్లు ప్రవేశపెట్టగలమని ఆయన అన్నారు.

3600 రూపాయలకుమించి వ్యవసాయాదాయం వున్న వారిపై ఈ పన్ను వేయడం జరుగుతుందని చరణ్ సింగ్ అన్నారు.

భూమిశిస్తు అభివృద్ధి నిరోధక చర్య అనే పేరు తమ మిత్రపక్షాలు ఇచ్చిన తీర్మానం మీదట ఈ బిల్లు యాక్టు పద్ధతిని ప్రవేశపెట్టి అభివృద్ధి పరిచారని, దేశంలో భూమిశిస్తు లేదని ఆయన అన్నారు.

భూమిశిస్తు అనే భూస్వామి అదాయాన్ని ప్రభుత్వం పెట్టకోకుండా ప్రత్యేకంగా భూమిపై పన్ను వుండేదని ఆయన అన్నారు.

పైలట్ల సమ్మె

ఎయిర్ ఇండియా సర్వీసుల స్తంభన

బొంబాయి జూన్ 27— ఎయిర్ ఇండియాకు చెందిన 142 మంది పైలట్లు నేటి ఉదయం 5-30 గంటలకు సమ్మె ప్రారంభించారు సమాన రాకపోకలు స్తంభించి పోయాయి.

విమానాల మధ్యవర్తికి నివేదించగలమని కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానం, ఎయిర్ ఇండియా అధ్యక్షులు శ్రీ జె.ఆర్.డి. టాటా ఇచ్చిన సలహా సమ్మెను నివారించలేకపోయాయి.

ఎయిర్ ఇండియా అవరేషన్స్ డిపార్టుమెంట్ నిర్వహణ గురించి వివరణ జరిపేందాలపై కూడా గిడ్డ కొట్టుతున్నది.

ఇండొనీసియా-చైనా దౌత్య సంబంధాలు

రద్దుకు ఇండొనీసియా సైనిక పత్రిక సూచన

జకార్తా, జూన్ 27— ఇండొనీసియా సాయుధ దళాల అధికార పత్రిక చైనాతో దౌత్య సంబంధాలను తక్షణమే రద్దు చేసుకోవాలని తమ ప్రభుత్వాన్ని కోరింది.

ఇండొనీసియాపై చైనా కమ్యూనిస్టులు తమ శత్రుత్వభావాన్ని వదలక విద్వంసం చేయడం లక్ష్యంగా చేసినందున నేడు కొనసాగుతున్న మరికొన్నాళ్ళయినా దౌత్య సంబంధాలు తెంపివలసి వస్తుందని ఈ పత్రిక అభిప్రాయపడింది.

అసెంబ్లీలో సభ్యులకు శాశ్వతమైన స్థానాలు

పి.డి.పి. సభ్యులు కాంగ్రెసులో చేరే విషయం తేలిన తర్వాత

హైదరాబాద్, జూన్ 27— పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టి నుంచి కొందరు సభ్యులు కాంగ్రెసులో చేరే సమస్యపై నిర్ణయం జరిగిన తర్వాత శాసనసభలో సభ్యులు కూర్చొ నడానికి శాశ్వతమైన ఏర్పాట్లు చేస్తారు.

కూడువే ఏర్పాట్లపైన, సభ్యులకు స్థిర సరిసామాన్యగా లభ్యం కాకపోవడం గురించి కాంగ్రెసు సభ్యుడు శ్రీ పోతుల గున్నయ్య నిర్ణయం చేయగా స్పీకరు శ్రీ బి. వి. నుబ్బారెడ్డి ఈ విషయం తెలియజేశారు.

పి. డి. పి. సభ్యులు కాంగ్రెసులో చేరు (మార్చినను) హరిజనులకు నివేశన స్థలాల కేటాయింపులో విపరీతమైన కాలయాపన జరుగుతున్నదని నిర్ణయం చేశారు.

శ్రీ ఎం. వి. రాజారావు (పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ) ప్రభుత్వంలోని అధికారులు కాలయాపన చేయడం ద్వారా అర్థమును తగ్గించి, తద్వారా చేకూరాల్సిన ఫలితాలను పేద ప్రజానీకానికి తీరకుండా చేయడం వంటి విధ్వంసకరాలను సమకూర్చడానికి ఉపయోగించాలని మాటిచ్చారు.

మద్యనిషేధాన్ని రద్దుచేయాలని కూడా ఆయన కోరారు.

ప్రతి జిల్లాలో దొంగ కరెన్సీ ముద్రణ ఒక కుటీర పరిశ్రమగా తయారైనదని ఆయన ఆరోపించారు.

పరిపాలనలో మంత్రుల జోక్యాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత పరిస్థితి కొనసాగితే పరిపాలన తీరులో అధోగతి పాలుకాగలదని ఆయన హెచ్చరించారు.

పరిపాలనలో అవినీతి. అసంతృప్తి పెచ్చు పెరుగుతున్నవని ఆయన అన్నారు.

అంతట సభ మరునాటికి వాయిదా పడింది.

68 మార్చి ప్రీ యూనివర్శిటీ క్లాసులు

జులై 10 నుండి ప్రారంభం

అక్టోబరు యస్ యస్. యల్ సి., 12 వ క్లాసుకు అడ్మిషనులు జరుగుచున్నవి. క్లాసులు జూన్ 26 నుండి

మార్చి మెట్రికి, జూనియర్ మెట్రికోలేషనుకు కొద్ది సీట్లు మాత్రమే గలవు.

లాబొరేటరీ, హాసలు వసతులు గలవు. ముందుగా వ్రాయండి.

త్వరపడండి

'67 మార్చి మెట్రికి లో 75. ప్రీ యూనివర్శిటీకి 40 క్లాసులు నడిపి చిన యావదాంధ్ర విద్యార్థుల అభిమాన విద్యా సంస్థ.

రవి ట్యుటోరియల్ కాలేజి
రవి బాలికా కళాశాల
రవి ఇంగ్లీషు మీడియం కాలేజి
బ్రాడీపేట—గుంటూరు-2. (A P)

C. V. N. ధన్, M A
ప్రిన్సిపాల్.

ఫోన్: 917 1102 1545.

1967 జూన్ 28 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ షష్ఠి
వసి: ఉ॥ 9.51 పూర్వాభాద్ర: తె॥ 3.45
వర్జ్యం: ఉ॥ 8.41 నుంచి 10.25 వరకు

• • •

1967 జూన్ 29 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ సప్తమి
వసమి ఉ॥ 11.18 ఉత్తరాభాద్ర: పూర్తి
వర్జ్యం: పు॥ 2.18 నుంచి 4.10 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఇండియా, కెనడా

కామన్వెల్త్ దేశాలన్నిటిలోకి ఇండియా సమస్యలను సానుభూతితో అర్థంచేసుకుని చేతనైనమేరకు సహాయపడుతున్న దేశంగా కెనడాను పేర్కొనాలి. రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ కెనడాలో జరుపుతున్న ఎనిమిది రోజుల పర్యటన ఉభయదేశాల సంబంధాలను మరింత సన్నిహితం చేయగలదని ఆశించవచ్చు.

కెనడాలో ప్రస్తుతం "ఎక్స్‌పో 1967" పేరిట ప్రపంచ ప్రదర్శనం జరుగుతున్నది. దీనిలో ఇండియా కూడా పాల్గొంటున్నది. ఊరికే పాల్గొనడమే కాదు; ప్రదర్శనంలో కెల్లా ప్రేక్షకులను అది విశేషంగా ఆకర్షిస్తున్నది. ఇండియా గత చరిత్రకు, వర్తమాన ప్రగతికి అది చక్కని ప్రతిబింబంగా వున్నదని పలువురు భావిస్తున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి. ఇండియా విభాగం లేకపోతే "ఎక్స్‌పో 1967" అసంపూర్ణంగా వుండేదని కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ ప్రశంసించడం ప్రత్యేకించి పేర్కొనదగింది. ఈ ప్రదర్శనంలో "ఇండియా వారోత్సవాన్ని" ప్రారంభించడానికే డాక్టర్ జాకిర్ హుస్సేన్ కెనడా వెళ్ళినప్పటికీ, ఆయన సందర్శన పెక్కు ఇతరవిధాలుగా కూడా ప్రయోజనకారి కాగలదని భావించవచ్చు.

కెనడా, ఇండియాల మధ్య ఆర్థిక సహకారం చాలా కాలంగా వున్నది. మన పరిశ్రమలకు కెనడా చెప్పుకోదగిన పరిమాణంలో తోడ్పడుతున్నది. ముఖ్యంగా అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు వినియోగించడంలో మనకు మొదట లభించిన ప్రధాన సహాయం కెనడానుంచే అణుశక్తిని ఆయుధాలను నిర్మించడానికి వినియోగించగలిగి వుండి కూడా కెనడా దాన్ని తాను శాంతి ప్రయోజనాలకు ఉపయోగించడమేకాక, ఇండియావంటి శాంతి కాముక దేశాలకు కూడా అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి మొదలైన రంగాలలో విశేషంగా తోడ్పడుతున్నది.

కాగా, మనకు ఆహార ధాన్యాల సహాయం చేస్తున్న దేశాలలో అమెరికా తర్వాత చెప్పుకోదగింది కెనడాయే ముఖ్యంగా ఇటీవలి దుర్భిక్షంలో ఇండియాను కెనడా ఎంతో ఉదారంగా ఆదుకున్నది.

రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ కెనడా పర్యటన ఉభయ దేశాలమధ్య ప్రవర్తిలుతున్న సుహృద్భావానికి నిదర్శనం. ఆయన పర్యటన తర్వాత ఉభయదేశాల సంబంధాలు మరింత ఫలప్రదంగా, ప్రయోజనకారిగా పెంపొందగలవని ఆశించవచ్చు.

నక్షల్‌బారి

డార్జిలింగ్ జిలాలోని నక్షల్‌బారీ ప్రాంతంలో పరిస్థితి మెరుగవుతున్నట్లు ప్రధాని ఇందిరాగాంధి లోకసభలో చెప్పారు. ఇది ముదావహం.

మొదట కొంత అలసత్వం చూపించినప్పటికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కొంతకాలంగా నక్షల్‌బారీ పరిస్థితిపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నది. ఆరుగురు మంత్రులతో కూడిన తన ప్రతినిధి బృందాన్ని నక్షల్‌బారీకి పంపించి అక్కడి పరిస్థితులను స్వయంగా విచారణ చేయించింది. మంత్రులు ఖజలమధ్యకు వెళ్ళి పరిస్థితిని కొంతమేరకు అదుపుచేయగలిగారు. ఆ ప్రాంతంలో అరాజకానికి లోనైన మూడు తాలూకాలలో మూడు భూమి సంస్కరణల సంఘాలను ప్రభుత్వం నెలకొల్పింది. అసలు అక్కడ అలజడులు రావడానికి కారణం భూమిత గాదాలే కనుక, ఆ సమస్యను రైతులకు సంతృప్తికరంగా పరిష్కరించగలిగితే, ఆందోళనోద్యమం దానంతట అదే తగ్గిపోతుంది.

రైతుల అసంతృప్తిని స్వీయ ప్రయోజనాలకు వినియోగించుకుని హింసాకాండను ప్రేరేపించినవారు లెఫ్ట్ కమ్యూనిస్టులలో మరీ అతివాదానికి చెందిన ఒక వర్గం. ఇప్పుడు ఈ వర్గాన్ని పశ్చిమ బెంగాల్ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తొలగించివేసినట్లు కూడా తెలుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వంలో మార్క్సిస్టు పార్టీ కూడా భాగస్వామికనుక తమ ప్రభుత్వానికే ఎసరు పెటడానికి జరిగే ప్రయత్నాన్ని అది హర్షించలేక పోయి వుండవచ్చు. ఏమైనా, రైతు ఆందోళన కారులనుంచి అతివాద నాయకత్వాన్ని వేరు చేయగలిగితే పరిస్థితి ఇంకా మెరుగు పడవచ్చు.

కొన్నాళ్ళ కిందట నక్షల్‌బారీలో కేంద్రం జోక్యం అవసరమనిపించేటంతగా పరిస్థితులు విషమించాయి. అవసరమైతే ఆ విధంగా కేంద్రం జోక్యం చేసుకొనడానికి రాజ్యాంగం అడ్డురాదని, 256 వ సూత్రం ప్రకారం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని ఆదేశాలివ్వవచ్చునని మొన్న లోకసభలో చర్చివల్ల విదితమైంది. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా పరిస్థితిని చక్కబెట్టడానికి యత్నిస్తున్నందున కేంద్రం జోక్యం చేసుకోనక్కర లేదని ప్రధాని ఇందిరాగాంధి అభిప్రాయపడ్డారు.

నక్షల్‌బారికి వేరొక మంత్రివర్గ ప్రతినిధి బృందాన్ని పంపడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించడం సయితం పరిస్థితి నెదుర్కొనడంలో అది శ్రద్ధచూపుతున్నట్లు విదితం చేస్తున్నది.

అయినప్పటికి రాష్ట్రం మొత్తంలో శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా మెరుగుపడినట్లు చెప్పడానికి వీలులేదు. సోమవారంనాడు రాష్ట్ర శాసనసభ వద్దనే జరిగిన అల్లర్లు ఏ రాష్ట్ర ప్రభుత్వానికి గౌంవాపాదకం కాగలిగినవి కాదు. బంగా కాంగ్రెసుకు చెందిన అయిదుగురు శాసనసభ్యులు కాంగ్రెసులో చేరడానికి నిశ్చయించడంతో యునైటెడ్ ఫ్రంటు సానుభూతిపరులు పెద్ద పెటున అల్లర్లు జరిపారు కాంగ్రెసు అనుయాయులకు, ఫ్రంట్ అనుయాయులకు ఘర్షణలు జరగడం, పోలీసులు కలుగజేసుకోవడం వరకు వెళ్ళింది. ఇటువంటివి యునైటెడ్ ఫ్రంటు ప్రభుత్వానికి మచ్చ తెస్తాయి. అది అధికారానికి వచ్చినప్పటినుంచి పశ్చిమ బెంగాల్‌లో చట్టధిక్కార సంఘటనలు పూర్వరంగం పెచ్చుమీరిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం తనకు అపకీర్తి రాకుండా చేసుకోవడానికి యింకుగా ఎదుర్కొవలసినది ఈ సమస్యే.

వృథా ఆవేశం

ఏనుగు పోతుంటే కుక్కలు మొరగవా?

ఇండియా ఏనుగు వంటిదే ఎవరెవరో ఏవేవో అంటూవుంటారు. ప్రతిదానికి ఆగ్రహించడం, ఆవేశపడడం, గొంతు చించుకుని గొడవచేయడం ఇంత పెద్ద దేశానికి తగునా? అది ఉడుకుపోతుతనంగా లెక్కకురాదా?

ఎక్కడో ఒక దేశం ఏదో మ్యాపులో ఇండియా సరిహద్దులను తప్పుగా చిత్రిస్తుంది. వెంటనే మన పార్లమెంటులో ఆగ్రహావేశాలు చెలరేగుతాయి. ప్రభుత్వం ఏమిచర్య తీసుకోబోతున్నది? అని ప్రశ్నల వర్షం కురుస్తుంది.

లేదా, ఏ దేశంలోనో ఏదో పత్రిక ఇండియాపై అవాకులు చవాకులు వ్రాస్తుంది. అసమ్మతి తెలిపి తీరవలసిందేనని పార్లమెంటు సభ్యులు పట్టుపడతారు.

ఇటువంటి దానికి సరికొత్త ఉదాహరణ నిన్న లోకసభలో వచ్చిన ఆక్స్‌ఫర్డు డిక్షనరీ ప్రసక్తి. దానిలో "పాకిస్తాన్" అనే మాటకు ఇవ్వబడిన వ్యుత్పత్తి అర్థం కొంత విపరీతంగానే వుంది. పాకిస్తాన్ ఇంగ్లీషు స్పెల్లింగులోని "కె" అనే అక్షరం కాశ్మీర్‌ను సూచిస్తుందని ఆ డిక్షనరీ అర్థం చెబుతున్నది.

ఆక్స్‌ఫర్డు డిక్షనరీ ప్రమాణ గ్రంథం వచ్చునుగాని, అది ఏదేదో వ్రాసినంత మాత్రాన కాశ్మీర్ పాకిస్తాన్‌లో భాగమైపోతుందా? అసలీ ప్రసక్తిని పార్లమెంటులో తీసుకురావడం కూడా అనవసరమే. శ్రీ స్వర్ణ సింగ్ చెప్పినట్లు ఇటువంటి వెర్రి మొర్రి వ్రాతలను ఉపేక్షించడమే ఉత్తమ పద్ధతి.

దేశదేశాలలో బౌద్ధమతం

బుద్ధుని జీవిత కాలంలో గయ, ప్రయాగ, వారణాసి, కౌశాంబి, శ్రావస్తి, మగధ మొదలైన కొన్ని ప్రాంతాలలోనే బౌద్ధం వ్యాప్తిచెందింది. అక్కడైనా దాని వ్యాప్తి పరిమితంగానే.

అశోక చక్రవర్తి కృషి వలితంగానైనా బౌద్ధం విశేష వ్యాప్తి చెందినట్లు తోచదు. అశోకుని నిర్యాణానంతరం కొన్ని శతాబ్దాలత్వరాతనే అది ముందు మన దేశంలోను, ఆటుపిమ్మట పెక్కు ఆసియా దేశాలలోను బహుళ వ్యాప్తిని పొంది, ఒక ప్రపంచ మతంగా రూపొందింది.

"కేవలం బౌద్ధమే కాదు; క్రైస్తవం, ఇస్లాం మతాలు ప్రపంచ మతాలుగా పరిణతి చెందడానికి సయితం ఇదే విధంగా కొన్ని శతాబ్దాలు పట్టింది. క్రీస్తు జీవితకాలంలో క్రైస్తవులు బహుశా ఆయన పన్నెండుగురు శిష్యులు మాత్రమే అని చెప్పవచ్చునేమో! ఇదే విధంగా మహమ్మదీ జీవిత కాలంలో ఇస్లాం అయన పన్నిహిత శిష్యబృందానికే విశేషంగా పరిమితం.

తన జన్మస్థానమైన భారతదేశం నుంచి దాదాపు పూర్తిగా విలుప్తమైపోయినా, ప్రపంచ మతాలలో బౌద్ధానికున్న వ్యాప్తి ఈనాటికీనయితం మరి దేనికీ లేదు. మావో కారణంగా చైనా నుంచి బౌద్ధం పూర్తిగా తుడిచిపెట్టుకుపోతే, అప్పుడు మాత్రమే అది తన ప్రస్తుతపు అగ్రస్థానాన్నికోల్పోతుంది.

ఒక ప్రపంచ మతంగా బౌద్ధం వ్యాప్తి చెందడానికి మనదేశం చేసిన కృషి తరువాత అన్య దేశాలు చేసినట్టిది అధికమే మో! ఈ నాటి కొన్ని బౌద్ధ దేశాలకు ఆ మతం చేరింది. మన గడ్డ నుంచి కాదు అన్య దేశాల నుంచే. ఉదాహరణకు అది థాయ్‌లెండ్‌కు చేరింది బర్మా, సింహళం నుంచి; కంబోడియాకు చేరింది థాయిలెండ్, సింహళం నుంచి; కొరియాకు చేరింది, చైనానుంచి; జపాన్‌కు చేరింది కొరియా, చైనాల నుంచి; మంగోలియాకు చేరింది టిబెట్, చైనాల నుంచి. "బుద్ధిజం ఇన్ ఇండియా" అనియా అనే తన గ్రంథంలో దాని రచయిత సుకుమార్ దత్ ఈ మాట చెప్పలేదు గాని. పసిఫిక్ మహాసముద్రంలో జపాన్‌కు, అమెరికా ఖండానికి ఇంచుమించుగా మధ్యగల హవాయి దీవులకు జపాన్‌నుంచే బౌద్ధం వెళ్ళి వుండవచ్చు. హోనూలూలుకు వెళ్ళగానే ఈ సమీక్షకుడు విన్నమాట బుద్ధగయలోని అశ్వత్థ వృక్షంనుంచి అంటుకట్టి వెయ్యేళ్ళనాడు తెచ్చిన మొక్క అక్కడ వున్నదని!

పసిఫిక్ సముద్రం మధ్య భాగం వరకు ప్రాకితే మాత్రమేమి, మన దేశం నుంచి బౌద్ధాన్ని పెరికి పారవేయడం జరిగింది. నిర్మానుష్యమై పోయిన వరకానికి పాపులను వంపందడానికే శ్రీ మహావిష్ణువు బుద్ధావతారం ఎత్తినట్లు మనవారు ఒక కథను కల్పించి, దాన్ని పురాణాలలో ప్రవేశపెట్టారు. "బుద్ధ" అంటే "మూర్ఖుడు" అనే అర్థాన్ని హిందీలో ప్రవేశపెట్టారు. బౌద్ధ చక్రవర్తి అశోకుని విరుదనామానికి — "దేవానాంప్రియుడు" అనే దానికి—కిరిగి మూర్ఖుడు అనే అర్థాన్ని మన నిఘంటువులలో నమోదు చేశారు; బౌద్ధ స్తూపాలను, చైత్యాలను, విహారాలను వేలమట్టం చేశారు.

బౌద్ధాన్ని ఈ విధంగా మనదేశంలో ధ్వంసం చేసినా, దాని ప్రభావాన్ని మాత్రం ఏమీ చేయలేక పోయారు. బౌద్ధం తరతరాల దాని సమకాలిక మతాలైన జైనమత, జైనమతాల తర్వాత, వైదిక మతం తన పురాతన రూపంలో మిగులలేదు. ఈ నాటికైనా బౌద్ధం తన ప్రభావాన్ని కోల్పోలేదనడానికి ఒక నిదర్శనం మన జాతీయ పతాకలోని ధర్మచక్రం, మరొకటి మన ప్రభుత్వ ముద్రలోని అశోకసింహాలు.

ఆసియాలోని వివిధ దేశాలకు వ్యాప్తిచెందిన బౌద్ధం ఆయా దేశాల చరిత్రను, వాటి సంస్కృతిని ఏయే విధంగా ప్రభావితం చేసిందో శ్రీ సుకుమార్ దత్ తమ గ్రంథంలో విశదీకరించారు. ఇది ఒక పండితుడు ఇతర పండితులకోసం వ్రాసిన పుస్తకం కాదు; ఒక పండితుడు సామాన్య పాఠకులను దృష్టిలో పెట్టుకొని చేసిన రచన.

గౌతమ బుద్ధుడు తన మతాన్ని కేవలం తనను పోలిన సర్వసంగ పరిత్యాగులకు ఉద్దేశించ లేదు. బహుజన హితాన్ని, బహుజన సుఖాన్ని ఆయన కాంక్షించాడు. ఈ వాక్యంలోని "బహుజనులు" "హితం", "సుఖం" అనే పదాలు ఆయన స్వయంగా ప్రయోగించినట్టివే: "ఓ భిక్షువులారా! బహుజనుల మధ్యకు వెళ్ళండి! వారి హితంకోసం, వెళ్ళండి. వారి సౌఖ్యం కోసం వెళ్ళండి. వెళ్ళి, ప్రపంచమొత్తంలో కారుణ్యసందేశాన్ని చాటండి. ఏ ఇద్దరు ఒకే దారిని వెళ్లబోకండి!" — ఇది గౌతమ బుద్ధుడు తన శిష్యులకిచ్చిన అమర సందేశం!

ప్రజాహితాన్ని, ప్రజాసుఖాన్ని కోరిన మతం కాబట్టి బౌద్ధం దేశదేశాలలో ప్రజాకోటి బహుముఖ వికాసానికి తోడ్పడింది. అనాగరికులను అది నాగరికులను చేసింది; సంస్కృతిహీనులకు అది సంస్కృతిని ప్రసాదించింది. అది ఎక్కడ పాదం పెడితే అక్కడ విద్యలు పెరిగాయి, విజ్ఞానం పెరిగింది, కళలు పెరిగాయి, సంస్కృతి పెరిగింది. ఇంతే కాదు, తాను ప్రవేశించిన ప్రతిదేశంలో బౌద్ధం ఒక జాతీయ స్వరూపాన్ని దరించింది స్థూలంగా చూస్తే చైనా, జపాన్‌లు బౌద్ధంలో మహాయాన శాఖకు చెందినవి కావచ్చు. అయినా చైనా, జపాన్‌లలోని బౌద్ధమతం మధ్య జాతీయ విభేదాలు ఎన్నో కనబడతాయి. ఇదే విధంగా సింహళం, బర్మాలు హీనయానానికి చెందిన బౌద్ధదేశాలు కావచ్చు. అయినా, సింహళం బౌద్ధానికి, బర్మాలో పరిఢవిల్లుతున్నదానికి జాతీయ విభేదాలు ఎన్నో కనవస్తాయి. ఆయా దేశాల సంస్కృతికి సంస్కృతికి అనుగుణంగా పరిణతి చెందడం బౌద్ధంలోని ఒక వైశిష్ట్యం అని చెప్పవచ్చు. తక్కిన మతాలలోనైనా ఈ లక్షణం కొంత లేకపోలేదు గాని, ఇంత హెచ్చుగా కాదు.

సింహళం, బర్మా, సయాం (లావోస్ సమీపంగా కంబోడియా, వియత్నాం, చెకోస్లొవేకియా, టిబెట్ దేశాలకు బౌద్ధం ఏ విధంగా వ్యాప్తి చెందిందో, ఆయా దేశాల వికాసానికి అది ఏయే విధంగా, ఎంతవరకు తోడ్పడిందో శ్రీ సుకుమార్ దత్ రచన సంగ్రహంగానైనా కావచ్చుగాని, సమగ్రంగా వివరిస్తున్నది. ఈ దేశాలతో మనం స్నేహపూర్వకమైన, సుహృద్భావ నిలితమైన సంబంధ బాంధవ్యాలను నెలకొల్పుకొనవలెనంటే, వాటిపై బౌద్ధ ప్రభావాన్ని గురించిన పరిజ్ఞానం మనకు అక్కరకు వస్తుంది. ఈ దేశాలు మనదేశం (ఇది బుద్ధుని మాతృదేశమైనందున) పవిత్ర భూమి. ఈ దేశాలతో మరింత స్నేహానికి, మరింత సన్నిహితత్వానికి ఈ భావాన్ని మన సద్వినియోగపరచుకొనకపోతే అది మన మౌఢ్యమే కాగలదు.

Buddhism in East Asia by Sukumar Dutt. Sole Distributors: Bhatkal Books International, 35-C, Tardeo Rd. Bombay-34. Rs. 30/-

అణుశక్తి రంగంలో మన మందకొడితనం

పరిస్థితి విషాదకరం, భయంకరం కూడా. పికింగ్ ఎవరి అభిప్రాయాన్ని లాతరు చేయకుండా హైడ్రోజన్ బాంబును ప్రేల్చింది. దేశం ఒకవైపు సాంస్కృతిక సంక్షోభంలో వుండగా, మరొకవైపు అణు విజ్ఞానం అతిత్వరితంగా అభివృద్ధి అయింది.

అయినా, ఈ భయానక సంఘటనకు న్యూఢిల్లీ పెద్దగా చలించలేదు. చైనా పగ్గంగా ప్రకటించిన అణ్వస్త్ర పరీక్ష న్యూఢిల్లీలో ఏదో కొంత సంచలనం కలిగించినమాట వాస్తవమే. ప్రభుత్వం ఏదో చేయాలని అలవాటు ప్రకారం కోరడం, ప్రభుత్వం తన కలవాటైన దోరణిలో సమాధాన మివ్వడం జరిగింది. కాని, అణ్వస్త్ర పరీక్ష జరిగి పదిరోజులైనా కాకుండా అంతా దాని విషయం మరచిపోయినట్టు కనిపిస్తుంది.

అణ్వస్త్ర స్వయంపరాయణ విషయంలో ఇండియా ఏమాత్రం పురోగమించింది. ఈ పురోగమనం చైనా ప్రమాదం నుంచి మనల్ని కాపాడగలదా అని లోతుగా ఎవరూ ఆలోచించడంలేదు.

యాటంబాంబును ఇండియా తయారు చేయవచ్చు, మానవచ్చు. అది వేరే విషయం. కాని అణు విజ్ఞానాన్ని పూర్తిగా అభివృద్ధి చేసుకునే ప్రయత్నం శక్తివంచన లేకుండా జరగాలి. భవిష్యత్తు అణు విజ్ఞానంపై ఆధారపడి వుంది. రెండవ పారిశ్రామిక విప్లవానికి ప్రపంచం సిద్ధంగా వుంది. దీనికి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధపు ఒప్పందానికి ఇండియా ప్రధాన అర్హతరం అణు సాంకేతిక విజ్ఞానంలో మనం ఎవరికీ తీసిపోరనే బలమైన కోరికే. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధపు ఒప్పందం ముసాయిదా శాంతియుత ప్రయోజనాలకుకూడా పరీక్షలు జరపరాదని అణ్వస్త్ర రాజ్యాలను కోరుతున్నది. అంటే అణు విజ్ఞానాన్ని వినాశనానికి నిషేధించడమేనని ఇండియా అభిప్రాయం, ఇందుకు అది వ్యతిరేకిస్తున్నది.

కాని ఇక్కడొక ప్రశ్న: శాంతియుత ప్రయోజనాలకోసమైనా అణు పరీక్షను జరపగల స్థితిలో మనం వున్నామా? లేదు.

ఒకప్పుడు కీర్తి శేషుడు డాక్టర్ హోమీ భాభా 18 నెలలో మొదటి యాటంబాంబును తయారు చేయగలనని చెప్పాడు. డాక్టర్ భాభా విమాన ప్రమాదంలో మరణించి కూడా 18 నెలలు కావస్తున్నది. అయినా, అణ్వస్త్ర పరీక్ష చేయగల స్థితికి ఇండియా ఇంకా మదూరంలో నేవుంది. అణు సాంకేతిక శాస్త్రంలో మనం దిక్కుతోచక అటూ ఇటూ పరిభ్రమించే స్థితిలో వుండడమే దీనికి కారణం. డాక్టర్ భాభా అణు స్వయం పోషకత్వానికి గాను అంచెలంచెలుగా సిద్ధంచేసిన కార్యక్రమంలో మనం చాలా వెనుకబడి వున్నాము.

రియాక్టర్ సమస్య

డాక్టర్ భాభా క్యాలండర్‌లో 1969 డిసెంబర్ చాలా ముఖ్యమైన నెల. ఆ నాటికి రాజస్థాన్ యాటమిక్ విద్యుత్కేంద్రం

శ్రీ
ఇంద్రజిత్

రెండవ యూనిట్ ద్వారా ఇండియాకు మొట్టమొదటి స్వదేశీ రియాక్టరును నిర్మించాలని ఆయన సంకల్పించాడు.

ఎందుకంటే రియాక్టర్ల విషయంలో చాలా చిక్కులున్నాయి. వాటిపై విదేశాల కంట్రోలు వుండడం మనకు ఎప్పటికైనా ఇబ్బందే. అటువంటి కంట్రోలునుంచి మన అణుకార్యక్రమాన్ని విముక్తం చేయాలని డాక్టర్ భాభా ఆశయం. విదేశీ హోమీలను సవరణ చేయాలి. ఇదానికి ఆయన అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు సంబంధించిన వివిధ సంఘాలలో కృషి చేశాడు. సవరించిన నిబంధనల ప్రకారం ఏ దేశమైనా మరొక దేశానికి రియాక్టరును పూర్తిగాగాని, ఎక్కువభాగంగాని సప్లయి చేస్తే అప్పుడు మా తరమే కొన్ని హామీలు అమలు జరగవలసి వుంటుంది. కేవలం ధనసహాయం చేసినంతమాత్రాన, మామూలు సామగ్రి సప్లయి చేసినంత మాత్రాన హామీలు కోరే అధికారం ఏ దేశానికీ లేదు.

కాని, ఇదివరకు పరిస్థితి వేరు. ఒక దేశం మరొక దేశానికి అణుశక్తి సంబంధమైన ఏ కించిత్ సహాయం చేసినప్పటికి హామీ నివ్వవలసి వచ్చేది. ఇది ఇండియా వంటి వర్తమాన దేశాలకు చాలా ఇబ్బందిగా వుండేది.

అందువల్ల ఇండియాను అణుశక్తి విషయంలో స్వయంపోషకం చేయాలని డాక్టర్ భాభా కృషిచేశారు. రాజస్థాన్ కేంద్రంలో రియాక్టరును డిజైన్ చేసి నిర్మించడం సాధ్యమని ఆయన విశ్వాసం. అణుశక్తి ఇంధనం, హెవీవాటర్ విషయాలలో కూడా ఇండియాను కెనడాపై ఆధారపడకుండా చేయవచ్చునని ఆయన తలపోశారు. డాక్టర్ భాభా ఉద్దేశంలో ఇండియాకు కెనడా నుంచి గాని, మరే దేశం నుంచి గాని కావలసినవి ఓర్పో అల్దేర్పో ఓర్పు, నైయిన్‌టెన్ స్టీల్ మొదలైన సాధారణ వస్తువులు మాత్రమే. వీటిని దిగుమతి చేసుకున్నందుకు గాను మనం ఎట్టి హామీలను ఇవ్వనక్కరలేదు. ఇండియా కెనడా నుంచి ముఖ్యంగా కోరినదల్లా ఆర్థిక సహాయం. దీనికి కూడా సవరించిన నిబంధనల ప్రకారం హామీ ఇవ్వక్కరలేదు.

కాని, దురదృష్టవశాత్తు డాక్టర్ భాభా ఈ ఒప్పందాన్ని కుదుర్చుకోకుండానే 1966 జనవరిలో కెనెడియన్ యాటమిక్ ఎనర్జీ సంస్థ చైర్మన్ డాక్టర్ గ్రేను కలుసుకోడానికి వియన్నా వెడుతూ విమాన ప్రమాదంలో చనిపోయాడు.

ఆ తర్వాత డాక్టర్ గ్రే మార్చిలో ఇండియా వచ్చాడు. ఆర్థిక సహాయానికి కూడా ఇండియా కొన్ని విధాలైన హామీలు ఇచ్చే విధంగా ఆయన మన ప్రభుత్వాన్ని ఒత్తిడిపెట్టి ఒప్పందంచేసుకున్నాడు. డాక్టర్ భాభా ఈ విషయంలో సిద్ధాంతానికి కట్టుబడి ఏమాత్రం లొంగలేదు. ఆయన బ్రతికి వుంటే తన చరిత్రలోమీద తప్ప కెనెడియన్ సహకారానికి అంగీకరించి వుండేవారు కారని చెప్పవచ్చు. ఒప్పందం కుదుర్చుకోబోతే కెనెడియన్ పరికరాలను కూడా సప్లయి చేసినట్టు అయినకి తెలుసు, అంతేకాదు, కెనెడా కాకపోతే, ఏ ఇతర పారిశ్రామిక దేశమైనా మనకు కావలసిన సామగ్రిని హామీలు కోరకుండా ఇవ్వగలదని కూడా ఆయనకి తెలుసు.

హెవీవాటర్ సమస్య

ఇది మన అణుశక్తి విషాద చరిత్రలో ఒక భాగం. మరొక భాగం హెవీ వాటర్ ఉత్పత్తికి సంబంధించింది. సంగర్‌లో ఇప్పుడు ఏడాదికి 12 టన్నుల హెవీవాటర్ ఉత్పత్తి అవుతున్నది. కాని 1970 నాటికి మన అణుశక్తి కార్యక్రమానికి ఏడాదికి కనీసం 500 టన్నుల హెవీ వాటర్ కావాలి, ఆ తరువాత ప్రతిసంవత్సరానికి 200టన్నుల హెవీ వాటర్ కావాలి, డాక్టర్ భాభాకు ఈ సంగతి తెలుసు. అందుకే ఆయన 1964లోనే పరిలో రాజస్థాన్, మద్రాసు కేంద్రాలకు ఏడాదికి 200 టన్నుల హెవీ వాటర్‌ను సప్లయి చేయగల ప్రాజెక్టు స్థాపనకు ప్రతిపాదన సిద్ధం చేశారు, 1965 శాస్త్రాలలో కేంద్ర మంత్రివర్గం ఆ ప్రతిపాదనను అంగీకరించింది. అయితే, ఈ రోజుకు కూడా ఆ ప్రాజెక్టు స్థలమైనా నిర్ణయం కాలేదు.

ఏటన్నిటివల్ల దేశానికి కొన్ని విధాలుగా నష్టం వాటిల్లుతున్నది. హెవీవాటర్‌ను దిగుమతి చేసుకోవడం వల్ల విదేశాలకు మనం కొన్ని హామీలివ్వవలసి వస్తున్నది. విదేశీయులు తనిఖీలకు లోను గావలసివస్తున్నది. అంతేకాక, మనవిదేశీద్రవ్యంలో కొంతభాగం ఈ దిగుమతికి గాను ఖర్చయిపోతుంది. రాజస్థాన్ రెండవ యూనిట్‌కు, మద్రాసుకు కలిసి ఏటా 22 కోట్ల రూపాయల విలువగల హెవీవాటర్ దిగుమతి కావాలంటే ఎంత విదేశీ ద్రవ్యం నష్టమో ఆలోచించుకోవచ్చు.

దీనికి బదులు 200 టన్నుల హెవీవాటర్ ఉత్పత్తి చేయగల ప్రాజెక్టును నిర్మిస్తే 31 కోట్ల రూపాయలు మాత్రమే వ్యయమవుతుంది. ఇందులో విదేశీ ద్రవ్యభాగం 14 కోట్లు మాత్రమే వుంటుంది. అంటే మద్రాసు, రాజస్థాన్ అణువిద్యుత్కేంద్రాలకు హెవీ వాటర్ దిగుమతికి కావలసిన విదేశీ ద్రవ్యంతో సులువుగా మన హెవీవాటర్ కర్మాగారాన్ని మనమే నిర్మించుకోవచ్చు నన్నమాట.

జరిగిందేమిటి?

రాజస్థాన్ అణువిద్యుత్కేంద్రంపై కెనెడాతో ఒప్పందం కుదుర్చుకుని హామీలివ్వడంవల్ల మన అణుశక్తి స్వేచ్ఛను కోల్పోయినట్టు భావించనక్కర లేదని, మద్రాసు వద కేంద్రాన్ని ఎప్పటికి ఎట్టి హామీలు ఇవ్వకుండానే నిర్మించుకోవచ్చునని ప్రభుత్వాధి నేతలు చెబుతారనుకోండి. అయినా ఇంతవరకు మనంసాధించినదేమిటి? 1965 అక్టోబరులోగదా మద్రాసు ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం అమోదించింది. చతుర్థ ప్రణాళికాంతానికి బాగా ముందే అదిపూర్తి కావాలని గదా అనలు అలోచన. కాని ఇంతవరకు మరొక కొత్త స్థలాన్ని నిర్ణయించడం, కొన్ని గృహాలను నిర్మించడం తప్ప ఇప్పటి వరకు ఏం జరగ లేదు. ఇందులకు ముందు మహాబలిపురం వద్ద నిర్ణయించిన స్థలం గత సంవత్సరపు వరదలలో మునిగిపోయింది.

మద్రాసు ప్రాజెక్టుకు ఫ్రాన్సు నుంచి ఋణాన్ని 1965 ప్రారంభంలోనే డాక్టర్ భాభా ఏర్పాటు చేశారు. కాని 1966 ఏప్రిలో ఫ్రాన్సు తన ఋణ సహాయ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. దానికి సంబంధించిన కమిటీ మంత్రిత్వశాఖల నానుడు వ్యవహారం వల్లనే ఇది జరిగిందట.

ఇటీవల రక్షణమంత్రి శ్రీ స్వర్ణసింగ్ లోకసభలో ప్రకటనచేస్తూ యాటంబాంబులను నిర్మించరాదని ప్రజలకు నిశ్చయించినట్టు చెప్పారు. ఈ నిర్ణయం విదేశీకత చేసిందేతప్ప మన ఇచ్ఛానుసారం చేసింది కాదు. మనంతట మనం నిర్మించిన రియాక్టరు మనకు లేనంతకాలం శాంతి ప్రయోజనాలకోసం కూడా అణు పరీక్షను మనం జరపలేము. ఎందుకంటే ఇతరులు సప్లయి చేసిన రియాక్టరులకు అంతర్జాతీయ నిబంధనలన్నీ వర్తిస్తాయి. మనం అణుశక్తి రంగంలో పురోగమించాలంటే డాక్టర్ భాభా మన స్వయం సహాయానికి ఇచ్చినంత ప్రాధాన్యం మనంకూడా ఇవ్వాలి.

వాస్తవ పరిస్థితిని న్యూఢిల్లీ ఎంత త్వరలో గుర్తిస్తే అంత మంచిది. చైనా అణుశక్తి విషయంలో చాలా ముందుకు పోయింది. మన భవిష్యత్తును ఎంతో ముఖ్యమైన ఈ రంగంలో మనం వెనకబడి వుండడం ప్రమాదకరం.

పెత్తందారు



"స్థానిక ఖడ్గమృగం"



బీహారుకు వర్షాగమనం

ద్విగుణీకృతోత్సాహంతో వ్యవసాయ కార్యక్రమాలకు రైతుల ఉపక్రమణ

పాట్నా, జూన్ 27— బహుకాలంగా అనావృష్టికి గురియై, కరువుకాటకాలను అనుభవించుకున్న బీహారులో అనేకప్రాంతాలలో తొలకరివర్షం కురవడంవల్ల పునాస పంటలను ఎక్కువగా వండించాలనే ఒక భారీకార్యక్రమం రూపొందింపబడింది.

రాష్ట్రంలో 80 వేల గ్రామాలలో రైతులు వ్యవసాయకార్యక్రమాలకు ఉపక్రమించినట్టు ఇక్కడికి అందిన వర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది.

వారికి మేలురకం విత్తనాలు, రసాయనికఎరువులు, వ్యవసాయపరికరాలు అందేటట్టు ఇవ్వడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చే

జోర్డాన్ సైనికులపై, పౌరులపై ఇజ్రాయెల్ అటవిక చర్యలు

జనరల్ అసెంబ్లీలో హుస్సేన్ ఆరోపణ

టెల్ అవీవ్ సేనలు జూన్ 5 వ తేదీనాటి స్థావరాలకు ఉపసంహరించుకొనేటట్టు చేయాలని విజ్ఞప్తి

న్యూయార్క్, జూన్ 27—

యుద్ధంలో తమకు పటుబడిన జోర్డాన్ సైనికులు, పౌరులపట ఇజ్రాయెల్ అధికారులు "అటవికంగా" వ్యవహరిస్తున్నారని జోర్డాన్ రాజు హుస్సేన్ నిన్న జనరల్ అసెంబ్లీలో ఆరోపించారు.

ఇజ్రాయెల్ సేనలు, ఆక్రమించుకొన్న అరబ్ ప్రాంతాలలో నివాసం దాంబులను వేలకొద్దీ, పాలస్తీనా, తదితర అరబ్ పట్టణాలను దోచుకొని ధ్వంసం చేస్తున్నారని అయన విమర్శించారు.

కాందిశీకులు తిరిగి తమ స్వస్థలాలకు వెళ్లకుండా నిరోధించడానికి ఇజ్రాయెలీ సైనికులు కాల్పులు జరుపుతున్నారని కూడా అయన అన్నారు.

ప్రపంచ సంస్థ పత్రరూపే తగు చర్యగైకొనవిషయంలో విద్యావేత్తల బాధలు ఇనుమడింతగలవని, వారి పరిస్థితి దయనీయంగా మారుతుందని అయన హెచ్చరించారు.

పశ్చిమ ఆసియాలో యుద్ధ పరిణామాలకు ఇజ్రాయెల్ బాధ్యురాలని పేర్కొంటూ తక్షణ సంయమం ఇజ్రాయెల్ "దురాక్రమణకు"ను ఖండించకపోవడం వల్ల ఆశ్చర్యం పరిణమిస్తుందని.

ఇజ్రాయెల్ దురాక్రమణ చర్యలను ఖండించి. ఇజ్రాయెల్ సేనలు పోరాటం ప్రారంభం కాకపూర్వం వున్న స్థావరాలకు తిరిగి వెళ్ళేటట్టుచూడవలసినబాధ్యతప్రపంచ సంస్థపై కలదని హుస్సేన్ ఉద్ఘాటించారు.

దురాక్రమణ పరిణామాలను ఇజ్రాయెల్ అనుమతించేటట్టు చేయడం అన్యాయమని అయన అన్నారు.

జోర్డాన్‌లో నివాసాభాగ్యవంతమైనప్రాంతం ఇజ్రాయెల్ ఆధీనంలో ఉన్నదని అయన అన్నారు.

పశ్చిమ ఆసియాలో ఇజ్రాయెల్ సేనలు తమ స్థావరాలకు ఉపసంహరించు కొనవి పక్షంలో తిరిగి పోరాటం ప్రపంచపరిల్లగలదని జోర్డాన్ రాజు హెచ్చరించుట.

యుద్ధవిరమణ సందర్భంలో సమితి తన వాగ్దానాన్ని నిలబెట్టుకొనాలని పక్షంలో, ప్రపంచంలో మరెక్కడా, ఎప్పుడు "యుద్ధ విరమణ" అన్న పదాలను తిరిగి ఉపయోగించే హక్కు బహుళ్యరాజ్యసమితికి వుండబోదని జోర్డాన్ రాజు స్పష్టం చేసినప్పుడు సభ్యులు సుదీర్ఘంగా హర్షధ్వానాలు చేశారు.

అమెరికా, బ్రిటన్‌లపై అల్బేనియా విమర్శ

సాధారణంగా పీకింగ్ విధానాన్ని ప్రతిబింబించే అల్బేనియా విదేశాంగ మంత్రి నాస్తినాసి ప్రవంగిస్తూ, అరబ్ రాజ్యాలపై ఇజ్రాయెల్ దురాక్రమణను అమెరికా, బ్రిటన్‌లు ప్రోత్సహించినవని. వాటి వీటో జనరల్ అసెంబ్లీ ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

అమెరికా, బ్రిటన్‌లను ఖండించాలని పేర్కొంటూ అయన కొత్త సుసాయిదాను అసెంబ్లీలో ప్రతిపాదించారు.

గ్లాస్‌బరో శిఖరాగ్ర సభపై విమర్శ

గ్లాస్‌బరోలో కోసిగిన్-జాన్సన్ శిఖరాగ్ర సభలకు తీవ్రంగా గర్జిస్తూ, అది అమెరికా, సోవియెట్ యూనియన్ మధ్య లాలూచి అని అన్నారు.

ఇజ్రాయెల్ దురాక్రమణను ఖండించాలని, అరబ్ ప్రాంతాల నుంచి ఆ సేనల ఉపసంహరణ జరగాలని రష్యా ప్రతిపాదించిన తీర్మానం "మోసంతో కూడినదని" వారే ఆరోపించారు.

ప్రపంచ ప్రజలను మోసగించడానికి, అరబ్ రాజ్యాలలో కోల్పోయిన ప్రతిష్ఠను తిరిగి సంపాదించుకొనడానికి ఉద్దేశించినదని అల్బేనియా విదేశాంగ మంత్రి పేర్కొన్నారు.

జనరల్ అసెంబ్లీలో వారే ప్రవంగిస్తున్నప్పుడు ప్రధాని కోసిగిన్ సభలో లేరు. అయన అప్పటికే స్వదేశం బయలుదేరి వెళ్ళారు.

ముఖాముఖి చర్చలకు ఇజ్రాయెల్ విజ్ఞప్తి

ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి అబ్బా ఇబాన్ ప్రవంగిస్తూ, పశ్చిమ ఆసియా సంక్షోభం పరిష్కారానికి అరబ్ రాజ్యాలకు, ఇజ్రాయెల్‌కు మధ్య ముఖాముఖి చర్చలు జరగాలని తిరిగి విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ ఆసియాలో ఏర్పడిన అయోమయ పరిస్థితి అంతర్జాతీయ సంస్థ ఉనికి వల్ల తొలగిపోదని అయన అన్నారు.

ఆ ప్రాంతంలో సమితి సేనలను వుండాలని బ్రిటన్, మరికొన్ని దేశాలు సూచించినవి.

అరబ్ ప్రాంతం నుంచి ఇజ్రాయెల్ సేనలు తక్షణమే విరమించడంగా ఉపసంహరించుకొనాలని జోర్డాన్ రాజు హుస్సేన్ ప్రవంగించిన తర్వాత ఇబాన్ ప్రవంగిస్తూ పై విధంగా అన్నాడు.

ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా వరుసగా చేసిన ప్రవంగాలకు ఇబాన్ సమాధానమిస్తూ ఇలా అన్నారు.

"ఈ నెలలో మధ్య ఆసియాలో జరిగిన పోరాటానికి ఇజ్రాయెల్ బాధ్యురాలని ఎవరు ఎట్టి ప్రకటన చేసినా దాన్ని మా ప్రభుత్వం తిరస్కరిస్తుంది."

అకాబా జలసంధిని తెరిచి మూసివేసి, మా దేశంపై అరబ్ రాజ్యాలు తమ పేనలను తరలిస్తున్నా రెండు వారాలపాటు ఓర్మి వహించడం అసాధారణమైనదని ఇబాన్ అన్నారు.

ఇజ్రాయిలీలు, అరబ్‌ల మధ్య ముఖాముఖిచర్చలు

ఎష్కాల్ సూచన

జెరూసలెం, జూన్ 27— ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో ఏర్పడిన సంక్షోభానికి పరిష్కార మార్గం ఇజ్రాయెల్ అరబ్‌ల మధ్య ముఖాముఖి సంప్రతింపులు జరగడమే నని ఇజ్రాయెలీ ప్రధానమంత్రి శ్రీ లెవీ ఎష్కాల్ నిన్న ఇక్కడ అన్నారు.

ఇజ్రాయెలీ మంత్రివర్గం సమావేశంలో మాట్లాడుతు శ్రీ ఎష్కాల్ పై విధంగా అన్నారు. తరువాత విడుదల చేసిన ప్రకటనలో ప్రధాని ఈ క్రింది విషయాలు వెల్లడి చేశారు.

ప్రపంచాభిప్రాయం పశ్చిమ ఆసియాలో శాంతిని కోరిదంపట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు. అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి శాంతియుత సంప్రతింపుల మార్గాన్ని అవలంబించాలనే ఐక్యరాజ్యసమితి ప్రధాన సూత్రాన్ని పశ్చిమ ఆసియాకు వర్తింప చేయకుండా ఉండేవన్నే లేవని శ్రీ ఎష్కాల్ అన్నారు.

షిమోగాలో జూన్ 24వ తేదీ రాత్రి జిల్లా వయోయుక్త పోలిసు పార్టీ కార్యవర్గం సమావేశమై, అత్యయికస్థితిని కొనసాగించడానికి కేంద్రప్రభుత్వం తీసికున్న నిర్ణయాన్ని తీవ్రంగా విరసిస్తూ తీర్మానించింది.

ఇద్దరి సిరియా సైనిక అధికారుల ఉరితీత

బీరూట్, జూన్ 27 — సిరియా సోవియట్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్ర పన్నినందుకుగాను ఇద్దరు సిరియన్ సైనిక అధికారులను ఉరితీసినట్లు డమాస్కస్ రేడియో నిన్న ప్రకటించింది.

ఈ సైనికాధికారులు మేజర్. మేజర్ పరీమ్ హాలోమ్. మేజర్ బాదర్ జామా సిరియా- ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంలో తమ సిరియా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి అమెరికన్, బ్రిటిష్, పశ్చిమజర్మనీ గూఢచారి సంస్థల తోడ్పాటుతో యత్నించామని వీరిద్దరూ సైనిక న్యాయస్థానంలో అంగీకరించారట.

పశ్చిమ జర్మనికి అణ్వాయుధాలు

సోవియెట్ ప్రధాని హెచ్చరిక

న్యూయార్క్, జూన్ 27.పశ్చిమజర్మనీ అణ్వస్త్రాలను సమకూర్చుకొనకుండా నిరోధించడానికి సోవియెట్ యూనియన్ కాయకల్పలు కృషి చేయగలదని సోవియెట్ ప్రధాని కోసిగిన్ మొన్న ఇక్కడ చెప్పారు.

పశ్చిమ జర్మనీ అణ్వస్త్రాలను సమకూర్చుకొన్న పక్షంలో పోట్సు డాంవద్ద ఖరీదిన ఒప్పందాలన్నింటిలో పేరుదంగా వ్యవహరించవలదని కోసిగిన్ అన్నారు.

ఆయన ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ పశ్చిమ జర్మనీ అణ్వస్త్రాలను సమకూర్చుకుంటే యూరప్‌లో పరిస్థితి కారు మారు కాగలదని అన్నారు.

టెహరాన్ విద్యామంత్రి శ్రీ ఉపేంద్రనాథ్ వర్మ జూన్ 25వ తేదీన మాట్లాడుతూ తమ రాష్ట్రంలో వచ్చే సంవత్సరం నుంచి ఏకవత్సర తరగతివరకు ఉచిత విద్యా పథకాన్ని కల్పించడానికి సంకల్పించినట్లు తెలియజేశారు

చైనా అణ్వస్త్ర పరీక్షకు రష్యా వ్యతిరేకత

ప్రధాని కోసిగిన్ ప్రకటన

న్యూయార్క్, జూన్ 27.— అణ్వస్త్ర పరీక్షలు జరపడం మానుకోవడానికి ఒప్పందానికి విరుద్ధమని. అందువల్ల చైనా అణ్వస్త్ర పరీక్షను రష్యా వ్యతిరేకిస్తుందని సోవియెట్ ప్రధాని కోసిగిన్ మొన్న ఇక్కడ పేర్కొన్నారు.

ప్రధాని కోసిగిన్ ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ అరబ్ రాజ్యాలకు చైనా అణ్వస్త్రాలను సమకూర్చే ప్రశ్న ఉత్పన్నం కాలేదని తాను భావించడం లేదని కూడా అయన అన్నారు.

పీకింగ్‌లోని ఇండియా దౌత్య సిబ్బంది

63 మంది అని లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, జూన్ 27 — పీకింగ్‌లోని ఇండియా దౌత్య కార్యాలయంలో 63 మంది భారతీయ ఉద్యోగులు వున్నారు. వీరిలో 16 మంది తమ కుటుంబాలతో వుంటున్నారు.

విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్ర పాల్ సింగ్ నిన్న పై సమాచారాన్ని లోకసభలో శ్రీ పి. ఎస్. సోలాంకికి తెలియజేశారు.

న్యూఢిల్లీలోని చైనా దౌత్యకార్యాలయంలో ప్రస్తుతం 9 మందిమాత్రమే చైనా ఉద్యోగులు వున్నారు. వీరిలో ఒక్కరూ కుటుంబంతో వుండటంలేదు.

పీకింగ్‌లోని ఇండియా దౌత్యకార్యాలయంపై పోలీసు. 11,87,200 లను ప్రభుత్వం వెచ్చిస్తున్నది.

శేంద్ర పాలిత ప్రాంతమైన లక్షదీవులలో ఒకటైన మిమోలెట్‌లో ద్వీపవాసులకు, పోలీసు దళానికి మధ్య సంపూర్ణ జరగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నట్టు కారికట్ వార్త.

ఇండియాకు ఉదారంగా కెనడా ఆర్థిక సహాయం

అట్టావాలో డాక్టర్ జాకిర్ హుస్సేన్ కృతజ్ఞత

అట్టావా, జూన్ 27—

ఇండియా ఆర్థికాభివృద్ధికి ఉదారంగా సహాయం చేస్తున్నందుకు కెనడాకు భారత రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

డాక్టర్ జాకిర్ హుస్సేన్ నిన్న ఇక్కడ పర్యటన పదిన వందర్భంలో కెనడా గవర్నర్ జనరల్ రోలాండ్ మిచనర్ స్వాగతం చెబుతూ డాక్టర్ హుస్సేన్‌ను రాష్ట్రపతిగా ఎన్నుకొన్నందుకు అయన భారతీయులను ప్రశంసించారు.

ఆ సందర్భంలో డాక్టర్ హుస్సేన్ ప్రవంగిస్తూ సమితిలోను తాము స్వేచ్ఛతో మరి కెనడా పాత్రను కొనియాడారు.

ఇండియాకు కెనడా ఉదారంగా ఆర్థిక సహాయం చేస్తున్నదని పేర్కొంటూ, ముఖ్యంగా దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనడంలో ఇండియాకు తోడ్పడుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వర్తమాన దేశాల ప్రజల జీవనప్రమాణాలను పెంపొందించడానికి కెనడా తీవ్ర కృషి చేస్తున్నదని కెనడా గవర్నర్ జనరల్ మిచనర్ చెప్పారు.

కెనడాలో ఇండియాకుకూడా విభిన్న జాతులమధ్య సహకారంలో విశ్వాసం కలదని అయనఅన్నారు.

కెనడాప్రధాని ప్రసంగం

కెనడాప్రధాని పియర్సన్ ప్రవంగిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థపట, వ్యక్తి స్వాతంత్ర్యంపట్ల ఇండియాకు అచంచల విశ్వాసం గలదని ప్రశంసించారు.

ప్రపంచ శాంతి సాధనకు సమితిలోను, కామన్వెల్త్‌లోను ఇండియా, కెనడాలు సమస్థిగా కృషి చేస్తున్నవని అయన అన్నారు.

కెనడా గవర్నర్ జనరల్ స్వాగతానికి భారత రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ సమాధానం చెబుతూ పెక్కు రంగాలలో రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం కలదని అన్నారు.

ఆర్థిక అసమానతాలు, పరీ వివక్షతలు పరిణంగా దేశాల మధ్య విభేదాలు ఉండరాదని. ఇవి చాలా ప్రమాదకరమైనదని పని డాక్టర్ హుస్సేన్ అన్నారు.

కెనడా గవర్నర్ జనరల్ తన ప్రవంగంలో దేశాల తమ మధ్య విభేదాలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనాలని కోరారు.

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలను వినియోగించడంపై రెండు దేశాల మధ్య గల ఒప్పందాలను అయన ప్రస్తావించి తెచ్చారు.

చాగ్లా లేఖకు పీర్జాదా జవాబు

విదేశాంగశాఖ పరిశీలిస్తున్నదట

న్యూఢిల్లీ, జూన్ 27— ఇండియా, పాకిస్తాన్‌లమధ్య సాధారణ పరిస్థితులను నెలకొల్పడానికి సమగ్రమైన తీర్పులు జరగాలని ప్రతిపాదిస్తూ విదేశాంగ మంత్రి శ్రీ చాగ్లా పంపిన లేఖకు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ పీర్జాదా పంపిన జవాబును విదేశాంగశాఖ పరిశీలిస్తున్నది.

ఈ జవాబులోనే ఇక్కడకు (అందిన శ్రీ పీర్జాదా జవాబును న్యూయార్క్‌లో జరుగుతున్న సమితి సమావేశంలో పాల్గొంటున్న శ్రీ చాగ్లాకు పంపించారు.

"అవ్రో" విమానం

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం రూట్లపై వినియోగం

న్యూఢిల్లీ, జూన్ 27 — వచ్చే ఆగస్టు ఒకటవ తేదీనుంచి హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం రూట్లపై అవ్రో విమానం పర్యటనను ప్రారంభిస్తారు.

ఈ విమానాన్ని వారానికి ఆయిదు సర్వీసులు ఈ మార్గంపై వినియోగిస్తారు.

ఎనెక్చర్ 'E'

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

పారం— S. T. U. (1967 స్కీమ్ నెం-3)

(1964 మోటారు వాహనాల నిబంధనలు 315వ రూలు)

పదర్థమయిన, తగినంత లాభసాటిదైన, సక్రమంగా రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించబడడానికి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈదిగువ షెడ్యూలు 1 లో చూపబడిన ప్రాంతం/రూటు ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ద్వారా నిర్వహించుట, నడుపుట అవసరమని స్టేట్ ట్రాన్స్‌పోర్టు వ్యవస్థ అభిప్రాయపడుతున్నది.

ఇందువిమిత్తమై స్టేట్‌రోడ్డు ట్రాన్స్‌పోర్టు వ్యవస్థ ఈ దిగువ చూపబడిన షెడ్యూల్-2 లో ఒక పథకాన్ని సిద్ధంచేసింది. ఆ పథకం 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68 సి ప్రకారం ప్రజలకు తెలియచేయడానికై ఈదిగువ ప్రచురిస్తున్నాము.

షెడ్యూలు - I

ప్రతిపాదించబడిన పథకానికి సంబంధించిన ఏరియా లేక రూటు	బోరూర్‌కు (వయా) భువనగిరి హైదరాబాద్ నుంచి భువనగిరి, జనగామ్, తిరుమలగిరి.

షెడ్యూల్ - II

1. రూటు (బయలుదేరే పోటు మరియు ముఖ్యమయిన మధ్య కేంద్రాలతో, చేరవలసిన పోటు మరియు రూటు పొడవు)
2. ఏరియా (బయలుదేరేస్థలం మరియు చేరవలసిన పోట్లు మరియు మధ్య కేంద్రాల మరియు రూటు పొడవులతో రూట్ల పేర్లు)
3. టౌన్ సర్వీసా లేక మనిషియర్ సర్వీసా లేక రెండూనా
4. పూర్తిగా మినహాయించిగాని లేదా పాక్షికంగా గాని లేక ఇతరత్రా ఇతర వ్యక్తుల ద్వారా గాని రాష్ట్ర రవాణా సంస్థచే ప్రతిరూటులో నడపడానికి ప్రతిపాదించబడిన వాహనాల గరిష్ఠ లేక కనిష్ఠ సంఖ్య.

హైదరాబాదు నుంచి బోరూర్‌కు (వయా) భువనగిరి, జనగాం, తిరుమలగిరి, కొడకండ్ల, బోరూర్ 333 కి. మీ.

మనిషియర్

ఇతర వ్యక్తులను పూర్తిగా మినహాయించిన రూటుపై ఈ క్రింది వాహనాల సంఖ్యను నడపడానికి ప్రతిపాదించబడింది.

(ఎ) గరిష్ఠ సంఖ్య ... 2
(బి) కనిష్ఠ సంఖ్య ... 1
(సి) టైమ్ ... సలూన్
(డి) కెపాసిటీ ... 40+50

5. మినహాయించిగాని, పూర్తిగాగాని లేదా పాక్షికంగాగాని లేదా ఇతర వ్యక్తులచే ఇతరత్రాగాని రాష్ట్ర రవాణా సంస్థచే ప్రతి రూటులో నడపడానికి ప్రతిపాదించబడిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య.

ఇతర వ్యక్తులను పూర్తిగా మినహాయించి ఈ క్రింది ట్రిప్పులను రెండు పైపుల నడపడానికి ప్రతిపాదించబడింది.

(ఎ) గరిష్ఠ సంఖ్య ... 2
(బి) కనిష్ఠ సంఖ్య ... 1

6. వర్క్‌షెడ్ నిర్వహణ మరియు ప్రత్యేక సందర్భాలకు వినియోగించడానికై రిజర్వులో వుంచడానికి ఉద్దేశించిన వాహనాల సంఖ్య.

షెడ్యూల్డు వస్తువుల నిర్వహణకు అవసరమయిన సామగ్రిలో 12½ శాతం ప్రత్యేక అవసరాలకై రిజర్వుగా వుంచబడింది.

వాహనాల నిర్వహణకు హైదరాబాద్ వద్దవున్న డిపో ఏర్పాటు చేయబడుతుంది.

రాకపోకల రద్దీగల చోట్ల ముఖ్యమయిన కేంద్రాల వద్ద దారి ప్రక్కన షెల్టర్లు నిర్మించడానికి ప్రతిపాదించబడింది. చేపవి కాలంలో ముఖ్యమయిన చోట్ల మంచినీటి సౌకర్యం అదనంగా కల్పించబడుతుంది.

7. పోస్టింగ్ మెయింటినెన్స్ మరియు వాహనాల మరమత్తులకు ప్రతిపాదించబడిన ఏర్పాట్లు.

బస్సు కేంద్రాలను నిర్మించడానికి ప్రతిపాదించబడిన ముఖ్య మయిన రాకపోకల రద్దీగల చోట్ల టైమ్‌టేబుల్ బోర్డులు అమర్చబడతాయి.

8. ప్రయాణీకుల సుఖ, సౌఖ్యాలకై ప్రతిపాదించబడిన ఏర్పాట్లు.

వార్తావర్తకుల పార్శిళ్ళు, అనే ఎకాంపిడ్ పార్శిళ్లు, పోస్టల్ మెయిల్‌బాగ్స్ ప్రయాణీకులు మరియు వారి వ్యక్తిగత లగేజి కాకుండా అదనంగా అంగీకరించబడతాయి.

9. మార్గంలో బస్సులు నిలచుట మరియు ఆగుచోట్ల సరి మలకు సంబంధించిన టైమ్‌టేబుల్స్ కాపీలను ప్రదర్శించడానికి ప్రతిపాదించబడిన ఏర్పాట్లు.

10. ప్రయాణీకులకు గాకుండా అదనంగా గూడ్స్, కారేజి వర్కిటకు ప్రతిపాదించబడిందా

11. రాష్ట్ర రవాణా సంస్థ సబ్‌మిట్ చేయదలచిన ఏదయినా ఇతర సమాచారం.

(సం) కె. రామచంద్రారెడ్డి,
జనరల్ మేనేజర్.

ముషీరాబాద్.
హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (రాష్ట్ర రవాణా సంస్థ)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు:

మైసూరు, మహారాష్ట్ర మంత్రుల ప్రకటనలపై అసెంబ్లీలో ప్రశ్నలు

ముందు విషయాన్ని తాను విశదం చేయగలనని ముఖ్యమంత్రి వాగ్దానం

రానున్న మూడేళ్ళలో కేంద్రంనుంచి రాష్ట్రానికి ఇతోధిక ఆర్థిక సహాయం లభించగలదని ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 27—

నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై మైసూరు, మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రులు ఇటీవల చేసిన ప్రకటనల గురించి నేడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావించారు.

ఈ విషయమై తాను ముందు ఒక ప్రకటన చేయగలనని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ, ప్రాజెక్టును పూర్తిచేయడానికి ఎంతగా రానున్న మూడేళ్ళలో ఇతోధికఆర్థిక సహాయం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను కేంద్రం సానుభూతితో పరిశీలించగలదని ఆశిస్తున్నట్టు పునరుద్ఘాటించారు.

శ్రీ పూల సుబ్బయ్య అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెబుతూ, ప్రాజెక్టులో రెండవ దశ నిర్మాణాన్ని మంజూరుచేయని కారణంగా కాల్వల విషయంలో మార్పులు ఏవైనా జరిగినవో లేదో సమాచారం అందలేదని చెప్పారు.

రాజకీయ కారణాలు, వ్యక్తుల పలుకుబడి ఆధారంగా కాల్వల తీరును మార్చివేస్తున్నట్టు ఇందిపెండెంట్ సభ్యుడు శ్రీ వానిలాల్ గోపాలకృష్ణయ్య ఆరోపించారు.

కాలువలిరుల్లో మార్పుల గురించి విడిగా ప్రశ్నిస్తే తాను పూర్తి వివరాలను పేకరించిన తర్వాత సమాధాన మివ్వగలనని ముఖ్యమంత్రి తెలిపారు.

అంతకు ముందు శ్రీ జి సత్యనారాయణరావు వేసిన అనుబంధ ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబు చెబుతూ, ఈ ప్రాజెక్టుకింద భూమి జిల్లాలోని భూములు కూడా సాగుకావడానికి అవకాశాలు కలుగగలవన్నారు.

పెండ్లి పార్టీపై రౌడీల దాడి

మాంఫీర్ వద్ద వారినిదోచి వేసిన సంఘటన

పాట్నా, జూన్ 27— సాయుధ రౌడీలు కొందరు ఒక పెండ్లి పార్టీని పూర్తిగా దోచివేశారు.

పెండ్లి బృందంవారు సాహెబ్‌పూరి కమాల్‌వద్ద రైలు ఎక్కారు. ఆ రైలులో వున్న రౌడీలు పెండ్లికొడుకును వేధింపసాగారు. పెండ్లి పార్టీ వారు అక్షేపణ తెలుపగా రౌడీలు రైలు దిగి వెళ్ళిపోయారు.

మాంఫీర్ స్టేషన్ వద్ద పెళ్లివారు దిగి స్టేషన్‌కు ఎక్కడానికి వెడుతుండగా ఈ రౌడీలు వారిపై దాడిచేసి దోచివేశారు.

ఇట్టి ప్రమాదం జరుగుతుందని ముందే పసిగట్టిన పెండ్లిపార్టీ వారు పెండ్లి పిల్లను, పిల్లవాడిని మరొక మార్గం ద్వారా వాడ చేరవలసిన చోటుకు పంపించి వేశారు.

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ

అక్టోబర్ నుంచి ఉత్పత్తి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 27—ప్రభుత్వరంగ సంస్థగా పనిచేయనున్న రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ అక్టోబరు నుంచి ఉత్పత్తి ప్రారంభించ గలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో తెలిపారు.

శ్రీ వానిలాల్ గోపాల కృష్ణయ్య వేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఈ కంపెనీకి అవసరమైన యంత్ర సామగ్రిని ఒక ఫ్రెంచి సంస్థ పరపరా చేయుటకు పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ రు. 180 లక్షలకు గ్యారంటీ నిలచిందని. ప్రభుత్వ విభాగంలో ఈ కంపెనీని నిర్వహించుటకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి రెండుస్థర కోట్ల రూపాయల డబ్బును ఇవ్వడానికి అంగీకరించిందని తెలిపారు.

మహారాష్ట్రకు ఆంధ్ర నుంచి బియ్యం

మూడువేల టన్నులు పంపించడానికి రాష్ట్రప్రభుత్వం సమ్మతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 27 — మహారాష్ట్రకు మూడువేల టన్నుల బియ్యం పంపడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

ఈ విషయాన్ని కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు రాష్ట్రమంత్రి శ్రీ వి. బి. రాజు తెలియజేశారు.

శ్రీ రాజు కేంద్ర మంత్రితో బేగంపేట విమానాశ్రయంలో కిస్సు కలుసుకొనినప్పుడు కేంద్ర మంత్రి సూచనపై శ్రీ రాజు ఈ విషయాన్ని వెల్లడించారు.

ఆంధ్ర ప్రదేశ్‌కు నవేల టన్నుల జొన్నలు పరపరా చేయడానికి కేంద్ర మంత్రి హామీనిచ్చారని కూడా శ్రీ రాజు తెలియజేశారు.

యెమ్మిగనూరు స్పిన్నింగ్, వీవింగ్ మిల్లు

శుక్రవారంనుంచి తాత్కాలికంగా మూసివేత

హైదరాబాద్, జూన్ 27—వేతనాల హెచ్చింపు బోనస్ చెల్లింపు విషయమైకార్మికుల సంఘంతో ఒక ఒప్పందానికి రాలేక పోయినందున యెమ్మిగనూరు స్పిన్నింగ్, వీవింగ్ మిల్స్ మేనేజిమెంట్ గత శుక్రవారం పగలు మూడు గంటలనుంచి లాకౌట్‌ను ప్రకటించారు.

తమ కోర్కెల సాధనకై గత పన్నెండు రోజుల నుంచి నిరశనదీక్షను సాగిస్తున్న ఇద్దరు కార్మికులు ఇంకా తమ దీక్షను కొనసాగిస్తున్నారు. ఈ వెల 80 మంది కార్మిక సంఘం పెద్దఎత్తున నిరాహారదీక్షలను కొనసాగించడానికి నోటీసు ఇచ్చింది.

ఎనెక్చర్ 'C'

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

పారం S. T. U. (1967 స్కీం నెం 3)

(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల రూల్సు 315 రూలు)

పదర్థమయిన తగినంత లాభసాటిదైన, సక్రమంగా రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించబడడానికి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ దిగువ షెడ్యూల్-1 లో చూపబడిన ప్రాంతం/రూటు ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ద్వారా నిర్వహించుట, నడుపుట అవసరమని స్టేట్ ట్రాన్స్‌పోర్టు వ్యవస్థ అభిప్రాయపడుతున్నది.

ఇందువిమిత్తమై స్టేట్‌రోడ్డు ట్రాన్స్‌పోర్టు వ్యవస్థ ఈ దిగువ చూపబడిన షెడ్యూల్-II లో ఒక పథకం సిద్ధంచేసింది. ఆ పథకం 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68 C ప్రకారం ప్రజలకు తెలియచేయడానికై ఈ దిగువ ప్రచురిస్తున్నాము.

షెడ్యూల్ - I

ప్రతిపాదించబడిన పథకానికి సంబంధించిన ఏరియా లేక రూటు	హనుమకొండ నుంచి హనుమకొండ (వయా) బోరూర్, కొడకండ్ల, తిరుమలగిరి జనగామ్. తిరుమలగిరి, కొడకండ్ల బోరూర్.

షెడ్యూల్ - II

1. రూటు (బయలుదేరు పోటు మరియు ముఖ్యమయిన మధ్య కేంద్రాలతో చేరవలసిన పోటు మరియు రూటు పొడవు)
2. ఏరియా (బయలుదేరు స్థలము, మధ్య స్టేషనులు, చేరుస్థలము రూటు పొడవుతో రూట్ల పేర్లు.)
3. టౌన్ సర్వీసా లేదా మనిషియర్ సర్వీసా లేదా రెండూనా
4. పూర్తిగా మినహాయించిగాని లేదా పాక్షికంగాగాని లేదా ఇతర వ్యక్తుల ద్వారా గాని రాష్ట్ర రవాణా సంస్థచే ప్రతి రూటులో నడపడానికి ప్రతిపాదించబడిన వాహనాల గరిష్ఠ మరియు కనిష్ఠ సంఖ్య

హనుమకొండనుంచి హనుమకొండ (వయా) బోరూర్, కొడకండ్ల, తిరుమలగిరి, జనగాం, తిరుమగిరి, కొడకండ్ల, బోరూర్.216 కి. మీ

మనిషియర్ సర్వీస్

(ఎ) గరిష్ఠ సంఖ్య...4
(బి) కనిష్ఠ సంఖ్య...2
(సి) టైమ్ ...సలూన్
(డి) కెపాసిటీ ...40/50

5. పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర వ్యక్తులను మినహాయించడానికి రాష్ట్ర రవాణా సంస్థచే ప్రతిరూటులో నిర్వహించడానికి ప్రతిపాదించబడిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య.

(ఎ) గరిష్ఠ సంఖ్య...4
(బి) కనిష్ఠ సంఖ్య...2

6. వర్క్‌షెడ్ నిర్వహించడానికి మరియు ప్రత్యేక సందర్భాలలో వినియోగించడానికిరిజర్వులో వుంచడానికి వుద్దేశించబడిన వాహనాల సంఖ్య

షెడ్యూల్డ్ వర్క్‌షెడ్ నిర్వహణకు అవసరమయిన సామగ్రిలో 12½ శాతం వర్క్‌షెడ్ నిర్వహణకు మరియు ప్రత్యేక సందర్భాలకు రిజర్వుగా వుంచబడుతుంది.

వాహనాల నిర్వహణకు హనుమకొండ వద్ద డిపో వినియోగపడుతుంది.

7

మంత్రుల పర్యటనల ఖర్చులు ఎక్కువగ లేవ!

అసెంబ్లీలో పలువురు సభ్యుల సూటిప్రశ్న

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జూన్ 27—

రాష్ట్ర మంత్రివర్గం సభ్యుల సంఖ్య, మంత్రుల పర్యటనలు, హెలిపోన్‌కు సంబంధించి అయిన ఖర్చు నేడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశంలో చర్చకు వచ్చాయి.

శ్రీ కాళ రామనాథం అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి గతసంవత్సరం మంత్రుల పర్యటనలకు, హెలిపోను బిల్లులకు అయిన ఖర్చులకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి తెలియజేశారు.

ముఖ్యమంత్రి ప్రకటన ప్రకారం అందరికంటే హెలిపోను బిల్లుల ఖర్చులు ముఖ్యమంత్రికి ఎక్కువ అయ్యాయి. ఈ పద్దుక్రింద ముఖ్యమంత్రికి 24242-33 రూపాయలఖర్చు అయింది. అప్పుడు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి కర్చు అందరికంటె తక్కువగా ఉంది. కేవలం 4370.50 రూపాయలకే అయిన హెలిపోన్ బిల్లు అయింది.

మంత్రులపర్యటనకు సంబంధించిన్యాయ వ్యవహారాల మంత్రి శ్రీ ఏ. వి. నరసింహారావుకు అందరికంటె ఎక్కువ ఖర్చయింది. 16,420.8 పారాయణలఖర్చయింది. తర్వాత 15,8862.44 రూపాయల ఖర్చుతో ముఖ్యమంత్రి ద్వితీయస్థానం ఆలంకరించారు. ఆరోగ్యశాఖామంత్రికి అందరికంటే తక్కువ ఖర్చుఅయింది. కేవలం 2727.79 రూపాయలు మాత్రమే ఆయన ఖర్చుచేశారు.

మంత్రులందరూ హెలిపోను బిల్లుమీద, పర్యటనల మీద 1966-67 ఆర్థిక సంవత్సరంలో క్రమంగా 1,80 052 35, 1,41,879-85 రూపాయలు ఖర్చుపెట్టారు.

మంత్రుల సంఖ్యను తగ్గించకూడదా?

మితవ్యయ చర్యల దృష్ట్యా మంత్రుల సంఖ్యను తగ్గించ కూడదా అని కాంగ్రెసు సభ్యుడు శ్రీ పోతుల గున్నయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా, మంత్రివర్గం సభ్యుల సంఖ్య అవసరాలను బట్టి ఉంటుందని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

శ్రీ ఆ లత్తన్న ప్రశ్నకు సమాధానంగా హెలిపోను బిల్లుపై ఖర్చు తగ్గించడానికి తమకోవలసిన చర్యలన్నీ తీసుకొనినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

అనంతరం సభ్యుడు మంత్రులు చిన్న చిన్న విషయాలకు కూడా విమానాలు ఎక్కుతున్నారని, ఖర్చులు మైళ్ళకు బట్టి తీసుకోవడం అవసరమని, పెట్రోలు బాధకాన్ని బట్టి కాదని, అందుచేత పెద్ద కేజీ రాదని ముఖ్యమంత్రి చెప్పారు.

మంత్రుల ప్రయాణాలు తగ్గించాలని ఒక సభ్యుడు చేసిన సూచనకు ప్రజాస్వామిక వ్యవస్థలో మంత్రుల పర్యటన ఒకభాగమని, కాబట్టి వాటిని ఎలా మితి పరిచడానికి వీలు లేదని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

మంత్రులు డిస్ట్రిక్ట్ పార్టీలకు హాజరవడానికి సంబంధించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా పార్టీమైనంత వరకు వాటిలో పాల్గొనకుండా ఉండడానికి మంత్రులు ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

వివాహ మహోత్సవాలు

కాకినాడ, జూన్ 27— డాక్టరు వి.ఎస్. రత్నరాజా తమ మనవరాలు, కాకినాడలో ప్రముఖ డాక్టరు శ్రీ రిత్రేపులు శ్రీ జి. శోగారావు, కనిష్ఠ పుత్రిక సౌభాగ్యవతి డాక్టరు విమలాదేవికి అమెరికా చెందిన డాక్టరు వి. రామదాసు మోహనరావు డాక్టరు పాలుట్ల నారాయణరావుకు ఇచ్చి 25వ తేదీ ఉదయం వైభవంగా వివాహం జరిపారు. అతిథులు, అనతికాల ప్రముఖులు డాక్టర్లు, అనేకమంది ఎదురవరులను ఆశీర్వదించారు. అతిథులకు వడ్డువు సోదరుడు డాక్టరు మృత్యుంజయరావు. ఆయన పతిమణి డాక్టరు శ్రీమతి మృత్యుంజయరావు స్వాగతం చెప్పారు. సాయంత్రగ మాస్కుకలా మందిరంలో అల్పాహార విందు జరిగినది.

• • •

భీమవరం, జూన్ 27— స్థానిక కోపరేటివ్ డివ్యూటీ రిజిస్ట్రారు శ్రీ రి. సి. హెచ్. రంగనాయకులు కుమార్తె సౌభాగ్యవతి రమాదేవికి విజయనగరం వాస్తవ్యులు శ్రీ రిత్రేపులు శ్రీ ఏ. హెచ్. లక్ష్మణరావు దత్తత కుమారుడు చిరంజీవి రామమనోహరరావుకు ఇచ్చి 25వ తేదీ ఉదయం ఇక్కడ వైభవంగా వివాహం జరిపారు.

• • •

స్థానిక ప్రముఖ వస్త్ర వ్యాపారి శ్రీ తక్కర్ శ్రీ మంగయ్యగుప్త తృతీయ పుత్రిక సౌభాగ్యవతి సత్యవతికి ద్వితీయ పుత్రుడు చిరంజీవి సత్యనారాయణ ద్వితీయ పుత్రుడు చిరంజీవి వెంకటరావుకు ఇచ్చి 24వ తేదీరాత్రి వివాహ మహోత్సవం కావించారు. ఈ సందర్భంగా వందిమాగధులకు, విద్వాంసులకు మన సత్కారం జరిగినది. యడివల్లి రమ తరంగవాద్యం ప్రదర్శించారు.

• • •

విజయవాడ, జూన్ 27— స్థానిక కస్తూరిలాయ పేటకు చెందిన శ్రీ పురి రామస్వామి ద్వితీయ పుత్రుడు చిరంజీవి వేంకట్రావుకు శ్రీ మంతాల రామస్వామి పుత్రిక సౌభాగ్యవతి మహాలక్ష్మమ్మకు 26 వ తేదీన వైభవంగా వివాహం జరిగినది. పెక్కుమంది ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.

శ్రీ ఎ. సి. ఆరోగ్యం

మద్రాసు వెళ్ళి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్ జూన్ 27 — ఉపనిరి తత్తుల కేన్సర్ వ్యాధికి మద్రాసులో చికిత్స పొందుతున్న శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తిరిగి వచ్చిన తర్వాత ఆయన ఆరోగ్యాన్ని గురించి తాము ప్రకటన చేస్తామని ముఖ్యమంత్రి నేడు శాసనసభలో తెలిపారు.

ఈ నెల 30న ముఖ్యమంత్రి మద్రాస్ వెడుతున్నారు.

శ్రీ సుబ్బారెడ్డి ఆరోగ్యాన్ని శ్రీ దాసరి గోపాల కృష్ణయ్య తెలుసుకొనగోరగా ముఖ్యమంత్రి పై విధంగా తెలిపారు.

చీరాలలో చిత్రంగా చీరల అపహరణ

సర్కిల్ ఇన్‌స్పెక్టరుచే దొంగ పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, జూన్ 27 — హైదరాబాద్, మద్రాసు, విజయవాడ మొదలైన ప్రాంతాలలో దొంగతనంచేస్తూ దొరకకుండా దొరవలె తిరుగుతున్నతెనాలి తాలూకా బోడపాడుకు చెందిన అతోట ఎ హెచ్‌కోర్ అనే దొంగ ఇటీవల చీరాల సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ అచ్యుతరామయ్య చేతిలో చిక్కుబడి పోయాడు.

ఇతను మరిద్దరితో కలసి విచిత్రంగా దొంగతనం చేస్తున్నాడు. ఈ ముఠా బాగా గంజిచేసిన వదులుగా ఉన్న వ్యాంటు తొడుగుకొని, దర్జాగా వస్త్రాలకొట్టుకు వెళ్ళి ఖరీదైన చీరలు బేరంచేస్తూ ప్యాంటులో కి చీరలను నెట్టివేస్తారు. సన్నపాటి చీరలు 12 వరకు పట్టవచ్చునట. లోపలకు నెట్టిన చీరలు కొట్టుచుట్టూ చేస్తున్న తమవాళ్ళు వచ్చిన చీరలు లేవని వెళ్ళిపోతారు.

ఇటీవల చీరాలలో శ్రీ చుండూరు ఆంజనేయులు వస్త్రాల కొట్లో ఈ విధానంతో ఏడు చీరెలను దొంగిలించి వెడుతుండగా చీరాల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు అను మానించి సోదా చేయగా ఇదంతా బయట పడినది.

ఇతను చీరాల రావడం ఇదే ప్రథమం మట కొట్లవారి సమక్షంలో దొంగ చేతి ఏడుగురు చీరలు దొంగిలిస్తున్నది ప్రదర్శన కూడా పోలీసువారు చేయించారు.

ఇతనిపై కేసుపెట్టగా చీరాల శె ఎస్. సి. ఎం. విచారించి ముద్దాయికి ఎ ని మిది నెలలు కఠినశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

వల్లెలు: బస్తీలు

నరసాపురం: శ్రీ పులాండం నాగేశ్వరరావు మూడంగా వ్యవస్థాపించిన దుర్గా ఎలక్ట్రికల్స్‌కు స్థానికన్యాయవాది, నరసాపురం కమాటీ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ అంజోల వెంకటాయుడు మొన్న ప్రారంభోత్సవం కావించారు. సభకు అధ్యక్షులు శ్రీ గుడ్డట కృష్ణమూర్తి. అధ్యక్షత వహించారు. శ్రీ నాగేశ్వరరావు అతిథులను ఆహ్వానించారు. శ్రీ పులాండం సూర్యనారాయణ వందనసమర్పణలతో సభ జయప్రదంగా ముగిసినది.

జగ్గయ్యపేట: అన్నవరం, బలుసుపాడు, అనుమంచిపల్లి చిల్లకల్లు పోడం ఐదిపాలెం గ్రామాలలోని పైనరీ స్కీమ్ కింద హరిజనులు, మగాలేలు, సేవ్యం చేసుకోవడానికి అనుమతి గతంలో ఇచ్చిన ప్రకారం ఇప్పించవలసిన కోరగా అటవీశాఖ మంత్రి శ్రీ చెంచురామానాయుడు, పారెస్టుశాఖాధికారులు, శాసనసభ్యులు శ్రీ రేపాల బుచ్చిరాజు శేషయ్యశ్రేష్ఠితో కలిసి ఆ ప్రదేశాలను చూచారు.

నందిగామ: శాసనసభ్యులు శ్రీ అప్పుమిల్లి సూర్యనారాయణరావు, త్రిపాల బుచ్చిరాజు, శేషయ్యశ్రేష్ఠి, తీయుతుడు, కుంచరమ్మారావు ఉండవెల్లదలు నాగభూషణం. సభ్యతి పొందుతున్న ఇటీవల నర్సిటంచి ఈ కింది సభ్యులు ఓటరు జాబితాలకి ధన్యం పేర్కొంచారు. నందిగామలో నాలుగు బస్తాల విద్యుత్, పదిబస్తాల తొన్నలు. కొణిజర్లలో నాలుగు బస్తాల తొన్నలు. అడిగిగళ్ళ పాడులో అయిదు బస్తాల విద్యుత్. గొరవరంలో ఐ స్తావర్లు, గొపవనిపాలెంలో సర్పంచ్ శ్రీ శేషయ్యద్వారా అయిదు బస్తాల తొన్నలు మొత్తం 29 బస్తాలు ఏ సి. ఎ. ప్రెసిడెంటు కాకాని వెంకటరత్నంగారికి పీటిని అప్పగించారు.

కొత్తపేట: తాలూకా ఎంప్లాయిస్ కన్జ్యూమర్స్ కొఆపరేటివ్ స్టోర్స్ సర్వసభ్య సమావేశం శ్రీ కె. కృష్ణమూర్తి అధ్యక్షతన సీనియర్ బేసిక్ పాఠశాలలో జరిగినది. నూతన సంవత్సరానికి ఈ క్రింది వారిని పాలకవర్గంగా ఏకాగ్రీవంగా యెన్నుకొన్నారు. శ్రీయుతులు దిబ్బల. వి. కృష్ణమూర్తి. యు. గురవయ్య నాయుడు, ఆర్. రామయ్య, జి. వేణు నాయుడు, వి. రామమూర్తిరావు సి. వి. రమణయ్య టి. కె. పద్మనాభం. వి. సి రామకృష్ణయ్య కె. బాలచంద్రన్, పి. వెంకటసుబ్బయ్య, కె. రంగారావు.

నిడదవోలు: స్టేట్ పామ్‌గార్ కోపరేటివ్ ఫెడరేషన్‌లో డివ్యూటీ రిజిస్ట్రారు, కార్యదర్శి శ్రీ కె. గిరిరెడ్డి విజయనగరం డివ్యూటీ రిజిస్ట్రారుగా బదిలీ అయిన సందర్భంగా తెవీపివిందు జరిగినది. సభకు శ్రీ వి. సీతారామయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు భీమన్న, పి. సుందరేశ్వరరావు, జి. వెంకటానందం, పి. హెచ్. వెంకటరత్నం మాట్లాడారు. శ్రీ రామచంద్రరావు వందనలతో సభ ముగిసినది.

భుమ్మం: జిల్లాకోపరేటివ్ కన్జ్యూమర్స్ స్టోర్సు అధ్యక్షులు శ్రీ పెండ్యాల సత్యనారాయణరావుకు భుమ్మం మండల కాంగ్రెసు కమిటి తరపున శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షతన శ్రీ పెద్దిశెట్టి నారాయణఇంటిలో మనంగా సన్మానం జరిగినది. ఈసందర్భంగా పర్వత శ్రీ కె. కాంతయ్య, కె, మధుసూదనరావు, కె. నాగేశ్వరరావు, కె. వి. రత్నం, బాబర్ అలీ, ఓటుకూరు సత్యనారాయణరావు మరి పలువురు ప్రసంగించారు. శ్రీ సత్యనారాయణరావు సముచితరీతిని మాట్లాడుతూ తమ సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు.

వరదయ్యపాలెం: ఇక్కడి ఉపాధ్యాయుల సంఘం సమావేశం మొన్న జరిగినది. సత్యవేడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. ముని చంద్ర శేఖరరెడ్డి హాజరయ్యారు. గణం పట్ల సభవారు గత వంతాపం వెలిబుచ్చారు.

భీమవరం: గునుపూడి శ్రీ సోమేశ్వర జనార్దనస్వామి దేవస్థానం యాజమాన్యాన నిర్వహిస్తున్న భగవద్గీతా సమాజం ద్వారక వార్షికోత్సవం మొన్నఆలయ ప్రాంగణంలో శ్రీ నందూరి గున్నేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. బాల బాలికలు గీతాపఠనంజరిపారు. శ్రీ పురాణపండ రామమూర్తి సమాజం వారు ఆకర్షణీయమైన కృష్ణుని ప్రశంసించి గీత ప్రాశస్త్యం గురించి ఉపన్యసించారు. ప్రభాకరాచార్యులు శ్రీయామిశాల శ్రీరామమూర్తికి బాల బాలికలు నూతన పట్టు వీతాంబరాలను బహూకరించారు. శ్రీ చిర్రాజు వెంకట నరసింహరాజు భగవద్గీతలను బాల బాలికలకు బహూకరించడానికి దాతృత్వం చేశారు.

సాంకేతిక విద్యలో శిక్షణ అవశ్యకత

సాంఘిక సేవాకార్యకర్తల చెబోలు సమావేశంలో విజ్ఞప్తి

చోబోలు, జూన్ 27— గుంటూరు జిల్లా చేబోలు శ్రీ బలరామిరెడ్డి కాపిజీ ఇండస్ట్రియల్ ట్రయినింగ్ స్కూల్ ఆవరణంలో గుంటూరు జిల్లా సాంఘిక సేవా నిర్మాణ కార్యకర్తల సమావేశం ఇటీవల జరిగినది. స్కూలు కరస్పాండెంటు శ్రీ కె. ఇమ్మానియేలు స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సేవాసమితి కార్యదర్శి శ్రీ జి. శివప్రసాద్ అధ్యక్షత వహించారు.

పశ్చిమ గోదావరి జిల్లా సాంఘిక సేవా సమితి కార్యదర్శి శ్రీ ఎం. ఎస్ మూర్తి సభను ప్రారంభిస్తూ, హరిజన, గిరిజన, వెనుకబడినతరాలు యువతీ యువకులకు కుటీర పరిశ్రమలలో శిక్షణ ఇచ్చి వారి స్వయం జీవనోపాధికి అవకాశం కలిగించే పథకాలు దాలా అవసరమన్నారు.

శ్రీయుతులు కె. రత్నం, కె. శశిమణి, జె. విల్సన్ చేబోలులో జరుగుతున్న సాంఘిక సేవా కార్యక్రమాలను వివరించి, శ్రీ కె. ఇమ్మానియేలు ఉత్తమ సేవా నిరతి కొనియాడారు.

ఆర్థిక దుస్థితిచేత, ఇతర ఆటంకాల వలన చదువులో పూర్తి అర్హతలు పొందలేక ఆటు వ్యవసాయ పనులకు, ఇటు ప్రభుత్వోద్యోగాలకు పనికిరాక, జీవిత లక్ష్యాలను నిర్ణయించుకోలేకపోతున్న యువతీయువకులకు వృత్తి విద్యలను అలవరచడం ద్వారా వారి ఆర్థికోన్నతికి దోహదం కలుగుతుందని, అందుకు సాంఘికసేవా నిర్మాణకార్యకర్తలు అవకాశాలు వున్నచోట్ల సంస్థలనిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలెనని వక్తలు సూచించారు.

శ్రీ కె. ఐజయ్య అభివందనలతో సమావేశం విజయవంతంగా సమాప్తమయినది.

విజయవాడ కోపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ డివ్యూటీ రిజిస్ట్రార్ పదవీకాలం

విజయవాడ, జూన్ 27— విజయవాడ కోపరేటివ్ సెంట్రల్ స్టోర్సు లిమిటెడ్ ఇన్‌చార్జి డివ్యూటీ రిజిస్ట్రార్ ఆఫీసర్ శ్రీ ఎ. కామేశ్వరరావు పదవీ కాలాన్ని జూలై ఒకటవ తేదీ నుంచి మరొక ఆరు నెలలపాటు పొడిగించారు.

హోస్పేట ప్రాంతంనుంచి కాకినాడ రేవుకు కాకిరాయి

రవాణా కార్యక్రమాన్ని దక్షిణ మధ్యరైల్వే చేపట్టినటు పత్రికా ప్రకటనలో వెల్లడి

హైదరాబాద్, జూన్ 27— బళ్ళారి-హోస్పేట ప్రాంతంలో మిటరీగేజ్ మార్గాలలో వి కాకిరాయిని 10 14 లక్షల టన్నుల వరకు తూర్పు తీరంలోని కడలూరు, కాకినాడ రేవులకు, పశ్చిమ తీరంలోని కార్వార్ బెలకారి రేవులకు ఎగుమతి చేసే మహాకార్యాన్ని దక్షిణ మధ్య రైల్వే అధికారులు చేపట్టారు.

ఈ లక్ష్యసాధనకు, ప్రతిరోజు హుబ్లీ డివిజన్ నుంచి మార్మగోవాలకు సగటున 181 వాగన్ల వరకు సిద్ధపరచవలసి వుంటుంది.

పని భారం దృష్ట్యా గుంటకల్, హోస్పేట లోండల్యాంతా స్కాడిగామా సెక్షన్‌లలో కొంతభాగం డీజిల్ ఇంజన్లు ప్రవేశపెట్టారు.

ఇంతేగాక, కొన్ని మీటరుగేజ్ మార్గాలను బ్రాడ్‌గేజ్‌గా కూడా మార్చాలని తలపెట్టినట్టు దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసిన ప్రకటన వల్ల తెలుస్తున్నది.

హోస్పేట-లోండా - మార్మగోవా సెక్షన్లు బ్రాడ్‌గేజ్‌గా మార్చడానికి సర్వే జరిగింది.

గత నవంబరులో హుబ్లి డివిజన్ నుంచి మార్మగోవా హార్బర్‌కు 120 వ్యాగన్ల కాకిరాయి ఎగుమతి జరిగింది. దీనిని రికార్డుగా భావించారు.

దేవరపాలెంలో కుటుంబనియంత్రణ

ఓజరవంతంగా సమాప్తి

వెంకటాచలం, జూన్ 27 — నెల్లూరు జిల్లా వెంకటాచలం పంచాయతీ సమితి ఆధ్వర్యాన దేవరపాలెంలో మొన్న కుటుంబ నియంత్రణ శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో సర్పంచ్ శ్రీ వేమిరెడ్డి మందర రామిరెడ్డి సర్వ సదుపాయాలను కలిగించారు. శిబిరంలో 66 వేసక్టమీ ఆపరేషన్లు చేసి, 43 లూపిలను అమర్చారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్ కె. మురళీధరరావు అధ్యక్షత వహించి, కుటుంబ నియంత్రణ అవశ్యకతను వివరించారు. సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ కె చెంచుకృష్ణయ్య, జిల్లా ప్రాంతీయ సిబ్బంది శ్రీమతి రేవాల దమయంతీదేవి, ప్లానింగ్ ఆఫీసరు శ్రీ నరసింహస్వామి, జిల్లా ఆరోగ్య శాఖాధికారి శ్రీకృష్ణారెడ్డి, జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ పి. కృష్ణారావు ప్రభృతులు కుటుంబ నియంత్రణ వలన కలిగే లాభం, ఈ కిష్ట సమయంలో దాని అవసరం గురించి వక్కాణించారు. వెంకటాచలం బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎస్. మాలయ్యాదు వందన సమర్పణంతో సభ విజయవంతంగా ముగిసినది.

వేసక్టమీ ఆపరేషన్లను యినకపాలెం ప్రయిమరీ హెల్త్ సెంటరు డాక్టరు శ్రీ ఎ. ఓబులారెడ్డి, జిల్లా ఫ్యామిలీ ప్లానింగ్‌కు చెందిన డాక్టరు ఎ రమణయ్య, జిల్లా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్ సర్జన్ శ్రీ యానాది నాయుడు చేశారు. లూపిలను డాక్టరు చెంద్రమతి అమర్చారు.

ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మచిలీపట్నం, జూన్ 27 — మచిలీపట్నం కేంద్ర కార్యాలయ అనుమతిలో ఈ నెల 20వ తేదీన జోగి నాంచారమ్మ అను నామెకు ఒకే కాన్పులో ఒక మగపిల్లవాడు, ఇద్దరు ఆడపిల్లలు జన్మించారు. అందరు సురక్షితంగా వున్నట్లు అనుమతి సూపరింటెండెంటు డాక్టరు పైకే ద్వారా తెలుస్తున్నది.

తగిన సమయం రాకుండానే వీరు జన్మించినట్లు, నాలుగున్నర పౌనులు బరువు వున్నట్లు గాను పేర్కొనబడుతున్నది. నాంచారమ్మ స్వగ్రామం ఇక్కడకు సమీపంలో గల చినముత్తేపి. ఇది ఆమెకు ఎనిమిదవ కాన్పు.

తణుకు కోపరేటివ్ అర్బన్ బ్యాంకి

శ్రీ శిని రామారావు అధ్యక్షునిగా డైరెక్టర్ల ఎన్నిక

తణుకు, జూన్ 27— తణుకు కోపరేటివ్ అర్బన్ బ్యాంకి డైరెక్టర్ల ఎన్నిక ఇటీవల జరిగినది. ఈ క్రిందివారు ఎన్నికయారు:

శ్రీయుతులు శిని రామారావు, మందరపు కామేశ్వరరావు, మోటూరి రామారావు, పులవర్తి పాపారావు, బత్తుల అంజనేయులు, బెజ్జవరపు లక్ష్మణరావు, పెంట సుబ్బారావు.

వెంటనే జరిగిన డైరెక్టర్ల సమావేశంలో శ్రీ శిని రామారావు అధ్యక్షులు, శ్రీ పులవర్తి పాపారావు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు.

ఒంగోలు తనఖా బ్యాంకి డైరెక్టర్ల ఎన్నిక

ఒంగోలు, జూన్ 27— ఈ కిందివారు ఒంగోలు సహకార భూమి తనఖా బ్యాంకి డైరెక్టర్లుగా పోటీలేకుండా ఎన్నికయినట్టు అధికారి షేక్ మీరాన్ సాహెబ్ ప్రకటించారు: శ్రీయుతులు దేవరపల్లి పోలి రెడ్డి, గోరంట్ల సుబ్బారాయుడు, దుంపా రామకృష్ణారెడ్డి, పోతుల చెంచయ్య, బొమ్మరాజు పాండురంగారావు, చలమని రామలింగారెడ్డి, మాదల రంగారావు, యర్రం వెంకట్రామిరెడ్డి, ఇరాలశెట్టి సింగయ్య.

నూతక్కిలో ఏకపాత్రాభినయపోటీలు

"పఠాన్ రుస్తుం"కు ప్రథమ స్థానం

నూతక్కి, జూన్ 27— గుంటూరు జిల్లా నూతక్కిలో ఇటీవల యూత్ వెంటర్ వారు నిర్వహించిన ఏకపాత్రాభినయపోటీలను అనురూపా థియేటర్సుకు చెందిన శ్రీ పి. వీరయ్య అధ్యక్షతన ప్రారంభించారు. శ్రీ కె. వెంకట్రావు, శ్రీ నెరళ్ళ లక్ష్మణరావు ఉపన్యసించారు.

పరిశీలకులు: ప్రథమ బహుమతి: "పఠాన్ రుస్తుం"- శ్రీ ఎం. వీరభద్రయ్య, ద్వితీయ బహుమతి "అప్పాజీ"- శ్రీ డి ఎస్. ఎన్. శర్మ (కొండపల్లి)

బహుమతులను డాక్టరు కె నాగేశ్వరరావు ఇచ్చారు. కార్యదర్శి శ్రీ ఎం, దైవప్రసాద్ తుదివలుకులతో కార్యక్రమం విజయవంతంగా ముగిసినది.

"పఠాన్ రుస్తుం" రచన: శ్రీ సోంపల్లి బాపయ్య.

తిరుపతికి నీటి సప్లయి సమస్య

శ్రీ అప్పారావు సూచన

తిరుపతి, జూన్, 27— తిరుపతి నీటిసరఫరా సమస్యను పరిశీలించడానికి తిరుపతి మునిసిపాలిటీ, వెంకటేశ్వర యూనివర్సిటీ, దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు సమావేశాన్ని ఏర్పాటుచేయాలని తిరుపతి దేవస్థానం అధ్యక్షులు శ్రీ వి. ఎస్. అప్పారావు సూచించారు.

నీటి సరఫరా పథకాలపై దేవస్థానం కోటి రూపాయలను పెట్టడానికి సిద్ధంగావుందని శ్రీ అప్పారావు 25వ తేదీన పత్రికావిలేకరులతో పేర్కొన్నారు. ఈ పథకానికి అయ్యేఖర్చులో మిగిలి మొత్తం పెట్టడానికై మునిసిపాలిటీ సిద్ధమవుతుందని ఆయన అన్నారు.

"శిల్పశాస్త్రి" ట్రయినింగ్ కేంద్రాల ఏర్పాటు

విశాఖపట్నం, జూన్ 27— అఖిల భారతీయ సంస్కృత సాహిత్య సమ్మేళనం వారి ఆంధ్ర కార్యాలయ కార్యనిర్వాహకవర్గం మొన్న సమావేశమై ఈ కింది కేంద్రాలలో తెలుగు సాహిత్య విశారద, సంస్కృత సాహిత్యవార్యలలో శిక్షణలైనందులకు వచ్చే సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి వచ్చే ఒకటవ తేదీవరకు అరు నెలలపాటు శిల్పశాస్త్రి ట్రయినింగ్ జరపడానికి తీర్మానించారు.

ట్రయినింగు కాలములో ప్రవేశంకొరకు ఆయా కేంద్ర వ్యవస్థాపకులతో అభ్యర్థులు సంప్రతించవలసినదిగా వారు కోరారు.

వేములవాడ: ఇ. నరహరిశర్మ, భీమవరం: శ్రీ మల్లెల సుబ్బారావు, శ్రీ ఎన్. ఎ. కె. సుబ్బారావు, కాకినాడ: శ్రీ పి. నారాయణరెడ్డి, విద్యాలయ: శ్రీ జి. గోపాలకృష్ణశాస్త్రి, కాపట్ల శ్రీ ఏ శ్రీనివాసమూర్తి, తిరువూరు: శ్రీ వేమిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి.

కాకినాడలో శ్రీ మునిస్వామయ్య మృతి

కాకినాడ, జూన్ 27— వంద్యాల న్యాయవాదులసంఘం మాజీ అధ్యక్షులు శ్రీ ఎం. మునిస్వామి, తన రెండవ కుమారుడు బరోడా బ్యాంకి ఏజంటు శ్రీ ఎం. నరసింహం గృహంలో 23 వ తేదీన మరణించారు.

ఈయన ఆంధ్ర దివ్యజ్ఞాన సమాజం మాజీ అధ్యక్షులు, ఈ సమాజపు పెక్కుమత సంస్థలతో సంబంధం వున్నది. ఈయనకు అయిదుగురు కుమారులు, ఒకకూతురు వున్నారు.

కాళహస్తిలో ధర్మరాజుఉత్సవం

కాళహస్తి, జూన్ 27— ఇక్కడి వైశ్యతి సమేత శ్రీ ధర్మరాజస్వామి బ్రహ్మోత్సవం తొమ్మిదిరోజుల 21వ తేదీ వరకు పెయిడ్ ట్రస్టీ శ్రీ పి. నాగిరెడ్డి అధ్యక్షతన పెద్దమెత్తున జరిగినది. నిత్యం అశేష నోత్సవాలలో పాలుపంచుకుని పాల్గొన్నారు. రాత్రులు కథా కాలక్షేపాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జయవంతంగా జరిగాయి.

కేరళ కార్మిక మంత్రి శ్రీ మణలూనీ జూన్ 21వతేదీనమాటాడుతూ తమరాష్ట్రంలో యజమాని-కార్మిక సంబంధాలు సంతృప్తికరంగా వున్నవని పేర్కొన్నట్టు కాలికట్ వార్త.

ఆకాశవాణి

గురువారం, జూన్ 29

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 బజారు ధరలు, 6.55 విరామ సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 దుల్లా రామకృష్ణశాస్త్రి 7.30 సంస్కృత పాఠం, 7.45 జనహారవాణి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 ఎస్. వీ. సౌందరవల్లి 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 గ్రామలక్ష్మి, బాలవిహార్, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 వాద్య బృందం, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6.30 వంటపిచుకలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పెద్దలు బాట, 7.30 రాగం, తానం, పల్లవి: 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.40 చిత్ర తరంగిణి. ఫిల్మ్‌సంగీతం. 10.35 జన గణ మన. ప్రసారసమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి. 6.50 వాద్యగోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సుగంధసంగీత్, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 సావిత్రీసత్యమూర్తి చయోనిన్ 1.30 ఆంగ్లంలో వార్తలు 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 గ్రామలక్ష్మి 5.50 బాలవిహార్ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామసంగీతం, 6.30 వ్యావసాయిక విచయాలు. 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగుబాట, 7.30 భక్తి రంగం 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.40 లలిత సంగీతం, 9.15 ఢిల్లీనుంచి రిలే 10.40 వాతావరణ సూచన, జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

298 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 జ్యోత్స్నాలోలె 2.20 మరాఠీ గీతాలు 2.30 రసరంగ: ఏకాంకిక, 3.15 చిత్రవథే సే, 3.45 నగరవాణి, 9.00 సంగీత సుధ, 10.00 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం 6.40 బజారు ధరలు, 6.45 సంగీతామృతం 6.50 గీతమంజరి, 10.30 మధురగీతం. 10.55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం, సా॥ 5.30 సంగీత మంజరి, 6.00 విరామ సంగీతం. 6.15 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు. 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.30 చిత్రగానం. 12.00 జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.00 మద్రాస్ ఎ వరె. 6.40 ఆంగ్లంలో వార్తలు 6.45 మద్రాస్ ఎ వరె. 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30 వాద్య సంగీతం 8.00 ఆంగ

సాలార్‌జంగ్ మ్యూజియంలో వర్ణ చిత్రాల చోరీ

ఉన్నతాధికారుల దర్యాప్తు నివేదిక గవర్నర్‌కు సమర్పణ

("ఆంధ్రజ్యోతి" వార్తావిభాగం)

హైదరాబాద్, జూన్ 27— సాలార్ జంగ్ మ్యూజియంలో విలువయిన వర్ణ చిత్రాల చోరీపై రాష్ట్ర వరిష్ఠ అధికారి ఇచ్చిన ఇరవై తొమ్మిదిన్నర పేజీల నివేదికను గవర్నర్‌కు అందజేశారు. గవర్నర్ మ్యూజియం బోర్డుకు చైర్మన్ కూడా.

దొంగతనంపై దర్యాప్తు జరిపి మ్యూజియం పరిపాలన పరిస్థితిపై వారి నివేదిక జరిపి అందజేయాలని ముఖ్య కార్యదర్శి శ్రీ కె. ఎన్. అనంతరామన్, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. రామేశ్వరన్‌ను కోరడం జరిగింది.

మ్యూజియం పాలకవిషయంపై అనేకం విద్యార్థులు వచ్చాయి. ఈ దర్యాప్తు నివేదిక దాదాపు 30 పేజీలు వున్నది.

ఆంధ్ర సెక్రటేరియట్ 4 వ తరగతి ఉద్యోగుల సంఘం

హైదరాబాద్, జూన్ 27— ఆంధ్ర ప్రదేశ్ సెక్రటేరియట్ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘానికి గవర్నర్ గుర్తింపు మంజూరు చేశారు.

ప్రస్తుతం ఈ సంఘం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి పరోక్షపరి విజ్ఞప్తులు చేస్తుంది.

రాయలసీమకు ప్రత్యేక ఆహార మండలం

ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యంతరం లేదని అసెంబ్లీలో రెవిన్యూమంత్రి వివరణ

వచ్చేనెల గోధుమల సప్లయిల పరిస్థితి క్లిష్టంగా వుండవచ్చునని కూడా శ్రీ వి. బి. రాజు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" వార్తావిభాగం) హైదరాబాద్, జూన్ 27—

రాయలసీమ జిల్లాలను ప్రత్యేక ఆహారమండలంగా రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యంతరంలేదని సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ వి.బి. రాజు నేడు శాసనసభలో తెలియజేశారు.

మూడేళ్ల కాల్వ మూత కారణంగా వచ్చేనెల గోధుమ సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రపరిస్థితిని ఎదుర్కొనవచ్చునని మరొక ప్రశ్నకు సమాధానంగా శ్రీ రాజు చెప్పారు.

రాయలసీమ జిల్లాలు పరిహద్దు జిల్లాలు కనుక దొంగవ్యాపారం జరిగే అవకాశం వుండవచ్చునని ప్రభుత్వం భయపడుతున్నదని, అయితే ఈ ప్రతిపాదన ఇంకా పరిశీలనలో వుందని ఆయన చెప్పారు.

శ్రీ వై. వెంకటరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి రాష్ట్రంలోపల రాయలసీమ, బియ్యం రవాణాపై ఆంక్షలను తొలగించే ప్రతిపాదన లేదని తెలియచేశారు.

అయితే ఒకమాసం క్రితం, బియ్యం రవాణాపై ఆంక్షలను తొలగించడం జరిగిందని కూడా ఆయన వివరించారు.

దొంగ వ్యాపారాన్ని నిరోధించడంలో అధికారులు విఫలం చెందారని కూడా ఆయన ఏర్పాటు చేశారు.

అనంతపురం జిల్లాలో గల ఇబ్బందులు నుంచి ఎలాగు కొర్కెం కల్పించడానికి కృష్ణా జిల్లా నుంచి బియ్యం సప్లయి చేయబడుతుందని మంత్రి చెప్పారు.

గోధుమల సప్లయి స్థితి

మూడేళ్ల కాల్వ మూత కారణంగా వచ్చేనెల రాష్ట్రంలో గోధుమ సరఫరా పరిస్థితి క్లిష్టంగా వుండవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ వి. బి. రాజు తెలియజేశారు.

అలా కాని పక్షంలో కేంద్రానికి బియ్యం సరఫరా బదులు రాష్ట్రానికిచేసే గోధుమల సప్లయి సంతృప్తికరంగా వుండేదని ఆయన అన్నారు.

శ్రీ ఎ. తిమ్మారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, మంత్రి డీలర్ విలాలను రద్దుచేయడం కారణంగా మార్చిలో ఒంగోలులో గోధుమసప్లయి జరగలేదని. తర్వాత ఆ డీలర్ లైసెన్సును రద్దుచేసి కొత్తడీలర్‌ను నియమించడం జరిగిందని తెలియజేశారు.

ఇటీవల మాసాలలో కర్నూలు జిల్లా ఆలూరుకు తగినంత మొత్తం సరుకులు సప్లయిచేయడం జరిగిందని మంత్రి శ్రీ గోవిందానికు తెలియచేశారు.

అయితే, ఆ జిల్లాకు మూడు నెలలకు పైగా కలెక్టర్ లేకపోవడం వల్ల పర్యవేక్షణ లోపించిందని అంగీకరిస్తూ ఇటీవల కలెక్టరును నియమించడం జరిగిందని చెప్పారు.

పొన్నుల బత్తి తిలో మిగులు ప్రాంతమైన ఆలూరు తాలూకాలో ఆహారధాన్యాల కొరతలేదని కూడా మంత్రి తెలియజేశారు.

శిస్తు రసీదు పుస్తకాలు

అదనపు భూమిశిస్తు చట్టంపై సుప్రీంకోర్టు తీర్పుమేరకు శిస్తు రసీదు పుస్తకాలు జారీచేయడాన్ని నిలిపివుంచడం జరిగిందని రెవిన్యూ మంత్రి శ్రీ రాజు శ్రీ ఎ. మాదవరావు ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

భూమిశిస్తు పాస్ పుస్తకాల పేరున ఈ పుస్తకాలను ప్రస్తుతం సరఫరా చేస్తున్నట్టూ, వచ్చే మూడేళ్ళలో వీటిని జారీచేసే పని పూర్తికావచ్చునని మంత్రి జవాబిచ్చారు.

ఒకసర్క్యులర్ పే కమిషన్‌ను, పే కమిషనర్‌గా చేస్తూ జారీచేసిన ప్రభుత్వం ఉత్తర్వులో నివేదించడం జరగలేదని శ్రీ వావిలాల ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకోవడం లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

వ్యవసాయ పనులకు అంతరాయం

కైకలూరు, జూన్ 27— ఏడు రోజుల క్రితం ముదినేపల్లి ఎగువభాగంలో పోలాజు పంట కాలువకు పెద్ద గండి పడినది. గండి పడినచోట పది అడుగుల లోతుగుంట ఏర్పడినది. సుమారు 45 గజాల పెడ్డు గట్టు కొట్టుకొనిపోయినది.

పక్కనగల ముసుగుకాలువ సొంతం వేసిన ఎత్తుకు ఆహార వ్యవసాయ కాలువ సహాయ మంత్రి శ్రీ ఎ.పి. చిందే ఈ సమాధానాన్ని తెలిపారు. ప్రభుత్వాన్ని మోసం చేయ ప్రయత్నించిన ఈ కంపెనీ ఉద్యోగిని ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడం దృష్ట్యా ప్రభుత్వం కంపెనీకి వ్యతిరేకంగా అవసర చర్యలు తీసుకుంటున్నదని ఆయన వెల్లడించారు.

ఉద్యోగులపై రహస్య నివేదికలు

వాసే విధానానికి స్వస్తి చెప్పే ఉద్దేశ్యం లేదని ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" వార్తావిభాగం)

హైదరాబాద్, జూన్ 27 — జాతి వ్యతిరేక ప్రభుత్వ ఉద్యోగులపై రహస్య నివేదికలను వాడే విధానాన్ని రద్దుచేసే ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో లేదని నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీ నిమ్మా జగన్నాథం వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

శ్రీ పూల సుబ్బయ్య వేసిన మరొక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా మద్రాసీ, ఆంధ్ర ఎడిటోరియల్ మధ్య పద్ధతి గ్రేడ్ విధానాన్ని సర్దుబాటు సాధ్యంకాలేదన్నారు. ఎగువ పీలేరు ఇతర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని ఆయన తెలిపారు.

అనంతర ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి మద్రాసు నైవేలి పాలెకుల ఉత్పత్తి అయ్యే విద్యుత్‌శక్తిలో వాటాకై ఆంధ్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు కేంద్ర ప్రభుత్వం ఇంతవరకూ సమాధానమివ్వలేదన్నారు.

పోలాజు కాల్వకు ముదినేపల్లివద్దగండి

వ్యవసాయపనులకు అంతరాయం

కైకలూరు, జూన్ 27— ఏడు రోజుల క్రితం ముదినేపల్లి ఎగువభాగంలో పోలాజు పంట కాలువకు పెద్ద గండి పడినది. గండి పడినచోట పది అడుగుల లోతుగుంట ఏర్పడినది. సుమారు 45 గజాల పెడ్డు గట్టు కొట్టుకొనిపోయినది.

పక్కనగల ముసుగుకాలువ సొంతం వేసిన ఎత్తుకు ఆహార వ్యవసాయ కాలువ సహాయ మంత్రి శ్రీ ఎ.పి. చిందే ఈ సమాధానాన్ని తెలిపారు. ప్రభుత్వాన్ని మోసం చేయ ప్రయత్నించిన ఈ కంపెనీ ఉద్యోగిని ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడం దృష్ట్యా ప్రభుత్వం కంపెనీకి వ్యతిరేకంగా అవసర చర్యలు తీసుకుంటున్నదని ఆయన వెల్లడించారు.

ఖమ్మంలో అల్లరి మూకల దౌర్జన్యాలు

జిల్లా కాంగ్రెసు ప్రకటన

ఖమ్మం, జూన్ 27— ఖమ్మం జిల్లా కాంగ్రెసు కమిటీ వారు ఈ కింది విధంగా పత్రికా ప్రకటనను విడుదల చేశారు:

"ఖమ్మం పట్టణంలో కొందరు గూండాలు ముకాగా చేరి, అరాజకాలను ప్రేరేపిస్తున్న సంఘటనలు ఇటీవల ఎక్కువగా జరుగుతున్నట్టు తెలుస్తున్నది. సైకిల్ చైనులు, సోడాబుడ్డీలతో ఈ ముఠా గూండాలు విద్యార్థులను, పట్టణంలో ఏదో పని లేనట్టుని ప్రజలను, యువతులను దౌర్జన్యచర్యలకు గురి చేస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ సంఘటనలు ఎలా తంగా జీవిస్తున్న ప్రజలకు భయాందోళనలు కలిగిస్తున్నాయి."

వ్యవసాయదారులు క్రిమి సంహారక ఔషధాలను సరుకు లేదా అక్కడి వస్తువులపై కొనుగోలు చేయడానికి వీలుగా నూటికి 25 వంతులను పన్నుడీలా మంజూరు చేయాలని మద్రాసు వడేశ్ ప్రభుత్వం కోరుతుందిన్నట్టు భోపాల్ వార్త.

చిక్కడపల్లిలో కమ్యూనిటీహాల్

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 27— ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి చిక్కడపల్లిలో మునిసిపల్ కమ్యూనిటీ హాల్‌కు, అదనపు భవనానికి మొన్న ప్రారంభోత్సవం చేశారు. ఆ ప్రాంతం కార్పొరేటర్ శ్రీ ఎస్. యాదగిరి ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

నగర పురపాలక సంఘానికి అదనపు నిధులను మంజూరు చేయాలని శ్రీ యాదగిరి ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

ముఖ్యమంత్రి అయిన సతీమణి సమేతంలో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. వారికి అక్కడి పూర్తి మర్యాదతో స్వాగతమిచ్చారు.

వైద్య సిబ్బంది సమ్మె

హైదరాబాద్, జూన్ 27 — రాష్ట్ర ప్రభుత్వం పొదుపు చర్యలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్‌లో వి 12 వేలమంది వైద్య సిబ్బంది జూలై ఆరవతేదీన ఒకరోజు సమ్మె చేస్తారు.

వైద్యఉద్యోగులు తమ ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేయడానికి గురువారం సెక్రటేరియట్ ముందు ఇంటనగరాలలో గల మూడు వేలమంది ఉద్యోగులు ప్రదర్శనలు జరుపుతారని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ రాజమౌళి గౌడ్ విలేకరులతో చెప్పారు.

బియ్యం దిగుమతులలో మోసానికి ప్రయత్నం

"అపీజె" షిప్పింగ్ కంపెనీ ఉద్యోగిపై చర్య తీసుకొనడానికి ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 27— బ్రహ్మ నుంచి దిగుమతి చేసుకొనే బియ్యంలో మోసం చేయడానికి ప్రయత్నించిన "అపీజె" షిప్పింగ్ కంపెనీ విషయమై ప్రభుత్వం పరిశీలించి, ఆ వ్యవహారానికి సంబంధించిన కంపెనీ ఉద్యోగిపై కేసుపెట్టడానికి నిర్ణయించింది.

నేడు లోకసభలో శ్రీ మధులిమాయే వేసిన ప్రశ్నకు ఆహార వ్యవసాయ కాలువ సహాయ మంత్రి శ్రీ ఎ.పి. చిందే ఈ సమాధానాన్ని తెలిపారు. ప్రభుత్వాన్ని మోసం చేయ ప్రయత్నించిన ఈ కంపెనీ ఉద్యోగిని ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడం దృష్ట్యా ప్రభుత్వం కంపెనీకి వ్యతిరేకంగా అవసర చర్యలు తీసుకుంటున్నదని ఆయన వెల్లడించారు.

అనంతర ప్రశ్నకు శ్రీ చిందే సమాధానమిస్తూ ఈ కంపెనీ బ్లాక్ లిస్టులో చేర్చడం కూడా దీనిపై తీసుకొన్న చర్యలలో ఒకటి కాగలదన్నారు. ఈ కంపెనీని ఇప్పటికి ఎందుకు బ్లాక్ లిస్టులో చేర్చలేదు? అని శ్రీ మధులిమాయే ప్రశ్నించారు.

రవాణా నౌకాయాన వ్యవహారాల మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, ఈ కంపెనీ పేరు బ్లాక్ లిస్టులో చేర్చడం ఉత్తరువు జారీ చేయబడలేదనీ ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ నుంచి తమ శాఖకు ఈ వ్యవహారాన్ని గురించిన సమాచారం అందిందనే తాము కూడా చర్యతీసుకొన విధ్యుక్తమయిందామన్నారు.

ఉక్కు ఇనుము మంత్రిత్వశాఖ ఈ కంపెనీని బ్లాక్ లిస్టులో చేర్చడం జరిగి చేసిన ఉత్తరప్రత్యుత్తరాలను కలకత్తా హైకోర్టు నిర్దేశించడం ఇలా నందున తాము వెంటనే చర్య తీసుకోవడానికి వీలులేకపోయినదని కూడా డాక్టర్ రావు తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు పార్లమెంటు సభ్యుని పై దౌర్జన్యం-లోకసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, జూన్ 27—

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. కె. ఘోష్‌పై ఇటీవల జరిగిన దుండగంపట్ల కేంద్ర హోం మంత్రి శ్రీ చావన్ తీవ్రఆందోళన వెలిబుచ్చారు.

శ్రీ వైద్యనాథ్ సేన్ తదితరులు తెచ్చిన కాల్ అటెన్షన్ తీర్మానంపై ఒక ప్రకటన చేస్తూ ఇంకా కాంగ్రెసు సభ్యులు అనేక మందిపై దాడి జరిగిన అనంతరం శ్రీ ఘోష్‌పై ఇప్పుడు తీవ్రమైన దాడి జరిగిందని శ్రీ చావన్ అన్నారు. పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో ప్రధాన భాగస్వాములైన వారికి వ్యతిరేకంగా ఉన్న ట్రేడ్ యూనియన్‌లకు వ్యతిరేకంగా మీద కూడా ఈ దాడి జరపబడిందని శ్రీ చావన్ అన్నారు. అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఉన్న రాజకీయవాదులపై ఈ విధమైన హింసా చర్యలు జరగడం ప్రారంభమైతే మన్నవ్యవస్థితమైన నాగరికత గలిగిన రాజకీయ జీవితం దుర్భరమై పోగలదని శ్రీ చావన్ అన్నారు. అందుచేత ఈ విషయం పట్ల ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతున్నదని. ఈ ఆందోళనలో ఈ సభకూడా పాలుపంచుకుంటుందని తాను విశ్వసిస్తున్నట్టు కేంద్ర హోంమంత్రి అన్నారు. ఇందుకు బాధ్యులైన వారిని శిక్షించాలని కూడ ఆయన అన్నారు.

అప్రాంతం ప్రజలు ఈ అల్లర్లలో పాల్గొంటున్నారని ఆయన ఖండించారు.

అతివాద కమ్యూనిస్టుపార్టీ తీవ్రవాదులను పార్టీ నుంచి బహిష్కరించినట్టు ఆయనవివరించారు.

24 పరగణాలమైళ్ళ ప్రాంతంలో 1.28 లక్షల మంది ప్రజలున్నారనీ, ఇక్కడి ప్రత్యేకప్రాంతం ఏర్పాటుకు వారు పన్నాహాలు చేశారనీ, అయితే ఆహరించిన అయిదు తుపాకులతో వీరు అట్టి ప్రత్యేక ప్రాంతాన్ని ఏర్పాటు చేయగలరని నిర్ధారించడం మాత్రమే అంచనా వేయగలరని అన్నారు.

తీవ్రవాదులవద్ద అయిదు తుపాకులుంటే ఆ ప్రాంతం ప్రజలవద్ద మూడు నాలుగు వందల లైసెన్సుపొందిన తుపాకులున్నాయని ఆయన అన్నారు.

(1 ఎ పేజీ తరువాయి)

నాయకులతో జరిపిన చర్చల దృష్ట్యా వారు తమ ఉద్యమాన్ని విరమించగలరనే ఆశాభావం శ్రీ రాజు వ్యక్తపరచారు.

మొదట శ్రీ రాజేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామాధికారుల వ్యవస్థ అస్థిత పరిస్థితులలో వుండడంవల్ల ప్రభుత్వం పనులు తుంటువడిపోతాయి, ప్రజలకు ఇబ్బంది తరంగా వున్నదని అన్నారు.

మంత్రి ప్రకటన కాగానే, శ్రీయుతులు గొట్టు లచ్చన్న, పి. వి. కె. రావు, గోవిందరావు, రాజేశ్వరరావు ప్రభృతులు గ్రామాధికారులను తిలుపుకొని వారిని వుద్దేశించి ప్రసంగించి ఉద్యమాన్ని విరమింపజేయవలసిందిగా శ్రీ రాజును అదేశించవలసిని సభాధ్యక్షుని కోరారు.

అంతకుముందు, సుమారు అయిదువేల మంది గ్రామ ఎత్తడాదులు, ఇంటోతులు మొదలగు వారు ప్రదర్శనలు జరిపి శాసనసభకు అరమైలు దూరంలో బహిరంగ సభ పద్ధ పమావేశమైనారు.

వారి తరపున శ్రీ లచ్చన్న శాసనసభలో అధ్యక్షునకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

నక్సల్‌బారీ సంఘటనలు

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి వివరణ

కలకత్తా, జూన్ 27— నక్సల్‌బారీ సంఘటనలను గోరంగా కొండంతలు చేసినట్టు పశ్చిమబెంగాలీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ విన్న శాసనసభలో పేర్కొన్నాడు.

వాయిదా తీర్మానంపై జరిగిన రెండు గంటల చర్చకు ముఖ్యమంత్రి జవాబు చెబుతూ అతివాద కమ్యూనిస్టుపార్టీకి చెందిన కొద్ది మంది తీవ్రవాదులు అల్లర్లను రెచ్చగొడుతున్నట్టు పేర్కొన్నాడు

వీరికి తోడు తూడాహంతో వున్న నాయకులతో జరిపిన చర్చల దృష్ట్యా వారు తమ ఉద్యమాన్ని విరమించగలరనే ఆశాభావం శ్రీ రాజు వ్యక్తపరచారు.

మొదట శ్రీ రాజేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామాధికారుల వ్యవస్థ అస్థిత పరిస్థితులలో వుండడంవల్ల ప్రభుత్వం పనులు తుంటువడిపోతాయి, ప్రజలకు ఇబ్బంది తరంగా వున్నదని అన్నారు.

మంత్రి ప్రకటన కాగానే, శ్రీయుతులు గొట్టు లచ్చన్న, పి. వి. కె. రావు, గోవిందరావు, రాజేశ్వరరావు ప్రభృతులు గ్రామాధికారులను తిలుపుకొని వారిని వుద్దేశించి ప్రసంగించి ఉద్యమాన్ని విరమింపజేయవలసిందిగా శ్రీ రాజును అదేశించవలసిని సభాధ్యక్షుని కోరారు.

అంతకుముందు, సుమారు అయిదువేల మంది గ్రామ ఎత్తడాదులు, ఇంటోతులు మొదలగు వారు ప్రదర్శనలు జరిపి శాసనసభకు అరమైలు దూరంలో బహిరంగ సభ పద్ధ పమావేశమైనారు.

వారి తరపున శ్రీ లచ్చన్న శాసనసభలో అధ్యక్షునకు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

నౌకల రవాణా రేట్ల పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 27— నౌకల రవాణా రేట్లు జూలై ఒకటవ తేదీ నుంచి నూటికి పదివంతులు పెరగనున్నట్టు నేడు లోకసభలో రవాణా, నౌకా వాణిజ్య శాఖ మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు ప్రకటించారు.

మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ వి. ఆర్. నెడుంచెళియన్ జూలై 1 వ తేదీన మాట్లాడుతూ, తమ రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పడానికి పూర్తి సౌకర్యాలను కల్పించగలమని హామీ నిచ్చినట్టు కోయంబత్తూరు వార్త.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 27—

వెండి 1 కిలోగ్రాము	351.00
" 10 గ్రాములు	3.50

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	380.00
పాలకొల్లులో	350.00
అమలాపురంలో	340.00

ధాన్యం

అక్కుపిన్	81.13
వెంబర్లు	87.13

బియ్యం

అక్కుపిన్	66.50
వెంబర్లు	78.02

అపరాలు

కందులు	135.00
మినుములు	18.00
పెసలు	145.00
శనగలు	170.00
వేరుశనగకాయలు	121.13
వేరుశనగ పప్పు	200.0
వేరుశనగ నూనె	413.00

మద్రాసు మార్కెట్

(ఓపెనింగ్)

మద్రాసు, జూన్ 27—

వేరుశనగ నూనె	390.00
వేరుశనగ వెండి	39.0
వేరుశనగపప్పు	151.0
ఆముదం నూనె	310.0

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, జూన్ 27—

శ్రీ కె. అయ్యప్పకాపిరామ్ అండ్ కో వారి వద్ద నిన్నటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. కోడ్ నెం. 43989)

[ధరలు 100 కి. గ్రా. లకు]

పసుపు	220.00 230.0
కందులు	140.00 144.00
ఎర్ర కందులు చిన్నవి	130.00 135.00
పెసలు	14 .00 145.00
మినుములు	19 .00 200.00
శనగలు	166.00 170.00
ఉలవలు	68.00 70.00
వత్తి గింజలు	30.00 32.00
మంచినూనె	40.50 —
పెద్ద కందిపప్పు	132.00 138.00
చిన్న కందిపప్పు	183.00 188.00
మినపప్పు	280.00 290.00
పెసరపప్పు	195.00 200.00
పిరి శనగపప్పు	180.00 185.00
ఇలాతికాయలు	140.00 150.00
దనియాలు	150.00 175.00
జీలకర్ర	215.00 220.00
తెల్లం	165.00 180.00
మిర్చి	280.00 350.00
పంతవండు	270.00 400.00
ఉల్లిగడ్డలు	2 .00 87.65
గోధుమలు	150.00 152.00
ఎర్ర గోధుమలు	120.00 126.00
మక్క గోధుమలు	148.00 150.00
పసుపులు	110.00 118.00
నువ్వులు [తెల్లవి]	250.00 275.00
ఇలాతి పలుకులు చిన్నవి	154.00 164.00
ఇలాతి పలుకులు పెద్దవి	255.00 26 .00
అముదాలు	132.00 135.00

ఆటోరిక్షా మరియు టాక్సీ మీటర్లు

వెంటనే మా వద్ద దొరుకును

షానికంపెనీ

272/273 [illegible]

మద్రాసు - 1.

ఫోన్ : 2 146

అశాంతి...అశాంతి!
ఎక్కడ చూచినా ఏదేశంలో చూచినా అశాంతే!
అందుకే అంతా కోరేది శాంతి!
శాంతికి ముఖ్యం విశ్రాంతి...
విశ్రాంతికి అవసరం వినోదం...
ఆ వినోదాన్ని మీకు అందజేయడమే మాకర్తవ్యం.
అభిరుచి, ఆసక్తిగల శేఖర్ ఫిలింస్ వారు జనహితమని భజానపద కథను నవరస భరితంగా రూపొందించారు. భూమావిజయం పేరుతో దానిని మీకు అందజేస్తున్నాం. మా నిర్మాతల కృషి ఫలవంతం చేయవలసింది ప్రేక్షకులు...ప్రేక్షకులనాకర్షించవలసింది ప్రదర్శకులు—

మా ఎగ్జిబిటర్ల సహకారంతో మిమ్మల్ని సంతోషపరచగలమనే విశ్వాసం మాకుంది. మా నమ్మకం వమ్ము కాబోదని నమ్ముతున్నాం—

డిస్ట్రిబ్యూటర్స్:
రాయలా ఫిలింస్
శ్రీ గౌరీ ఫిలింస్
దివ్యదత్తా ఫిలింస్

క్రీడాభిరామం

వింబుల్డన్ టెన్నిస్:

మొదటి రౌండ్‌లోనే సంతానా ఓటమి

లండన్, జూన్ 27—

నిన్న ఇక్కడ ప్రారంభమైన 1967 వింబుల్‌డన్ చాంపియన్‌షిప్స్ మొదటి రౌండ్‌లో ప్యూర్టోరికోకు చెందిన చార్లెస్ పాసరెల్ ప్రఖ్యాత చాంపియన్ మాన్యుల్ సంతానా (స్పెయిన్)ను ఓడించి సంచలనం సృష్టించారు.

చార్లెస్ పాసరెల్ స్పానిష్ ప్రముఖుడు 10-8, 6-3, 2-6, 8-6 స్కోరుతో ఓడించి ప్రేక్షకులను ఆశ్చర్యచకితులను చేశారు.

వీరి ఇద్దరి మధ్య ఆట రెండు గంటల రెండు నిమిషాలు జరిగింది.

ప్రముఖ చాంపియన్ అమెరికాడు మొదటి రౌండ్‌లోనే ఓడిపోవడం వింబుల్డన్ చరిత్రకాలంలో ఇదే మొదటిసారి.

మాజీ వింబుల్డన్ చాంపియన్‌రాయ్ ఎమర్సన్ (ఆస్ట్రేలియా) మొదటిరౌండ్‌లో తేలికగా గెలుపొంది, రెండవరౌండ్‌లోనికి ప్రవేశించారు ఎమర్సన్ కెనడాకు చెందిన కార్పెంటర్‌ను ఓడించారు.

ప్రేమజిత్, జైదీప్‌ల గెలుపు

ఇండియాకుచెందిన ప్రేమజిత్‌లాల్, జైదీప్ ముఖర్జీలు పురుషుల సింగిల్స్‌లో గెలుపొంది రెండవ రౌండ్‌లోనికి ప్రవేశించారు.

అయితే సీనియర్ దేవిస్‌కప్ ఆటగాడు ఆర్. కృష్ణన్ మొదటిరౌండ్‌లో గెలుపొందలేకపోయారు.

ప్రేమజిత్‌లాల్ 50 నిమిషాలలో 6-1, 6-4, 6-0 స్కోరుతో ఈక్వెడార్‌కు చెందిన ప్రాన్సిస్కో గుజ్మాన్‌ను ఓడించారు.

ముఖర్జీ 2-6, 6-2, 4-6, 8-6, 6-0 తో ఆతిథ్య యూనిట్ మీద ఆస్ట్రేలియాకు చెందిన డాడ్ మెక్‌టీని ఓడించారు. తరువాత రౌండ్‌లో ముఖర్జీ నెదర్లాండ్స్‌కు చెందిన జాన్ హాజేర్‌తో తలపడనున్నారు.

అమెరికన్ నెంబర్ 7 మార్టీన్ సెన్ చేతిలో 4-6, 6-4, 6-3, 3-6 స్కోరుతో కృష్ణన్ ఓడిపోయారు.

కుందెనకు బ్యాట్స్‌మెన్ బహుమతి

లండన్, జూన్ 27 — ఇండియా జట్టులో ఉన్న 47 పరుగుల చేసి మిక్కిలి ప్రతిభ చూపిన కుందెనను ఇండియా జట్టులో ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా 100పౌనులు బహుమతి గెలుపొందారు.

ఇంగ్లండ్ జట్టులో 29 పరుగులతో అదివిక్టర్ ఎడగొట్టిన రే ఇల్లింగ్ వర్త్‌కు కూడా ఉత్తమ బౌలర్‌గా నూరు పౌనుల బహుమతి లభించింది.

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు పడగొట్టిన దండశేఖర్ కూడా ఉత్తమ బౌలరి బహుమతి, 151 పరుగులు చేసిన ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్ గ్రేవెనికి ఉత్తమ బ్యాట్స్‌మెన్‌గా బహుమతి లభించాయి.

న్యూఢిల్లీ, జూన్ 27— మనవద్ల కృతత్వం వహించే కొన్ని పదేళ్లు అప్పుడప్పుడు అపార్థాలు కలిగించినప్పటికీ, నేపాల్‌లో ఇండియా కృతజ్ఞతాభావ వ్యతిరేక ప్రవర్తనను నేపాల్ ప్రజలు, ప్రభుత్వం అనుమతించరని తాను విశ్వసిస్తున్నానని రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

కలత తెరుగని చిన్నదాని కల్లోలపు బ్రతుకు కథావస్తువుగా దొరికింది.
ఆసక్తి, అనురక్తి మమ్మల్ని ప్రోత్సహించింది.
శ్రద్ధ చూపించాం - దక్షత వహించాం...
చిత్ర నిర్మాణంలో విచిత్ర భావ తన్మయికతో భరించాం, సహించాం, శ్రమించాం...
పంపిణీదారులు మా ప్రక్కన అండగా నిలిచారు...ప్రోత్సహించారు.
వ్యయమో, ప్రయాసో వెనుదిరిగి చూడక వస్త్రాలు చిన్నెలు తొడిగించాము.
జయలక్ష్మి పిక్చర్స్ (సంతకాలు)
అభినేత శ్రీ తమ్మలనాగేశ్వరరావు మాలో ఒకరై నిలిచారు. ఒక సాధారణునిగా మాలో మెలుగుచూ మమ్ములను ముందడుగు వేయించారు.
భూమావిజయం అను ఈ గొల్ల భామ కథ మా సాంచింది. మా కృషి ఫలించ గలగడానికి ఆదరించవలసింది మీరు... ఆనందించవలసింది మీరు!
శేఖర్ ఫిలింస్ నిర్మాతలు
సోమశేఖర్-రాధాకృష్ణ

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao

తలనొప్పిగా ఉందా?

2 అనాసిన్ చప్పున తగ్గిస్తుంది

తలనొప్పిగా ఉన్నప్పుడు నరాలు బిగువుగా, ఉదాసీనంగా, అలసటగా ఉంటుంది. చిరాకులాడుతూ, చిటికిమాటికి కోప్పడుతూ, ఉంటారు. 2 అనాసిన్ వెంటనే తీసుకోండి. అవి నాలుగు విధాలుగా ఎంతవేగంగా పనిచేస్తాయో చూడండి:

1. అనాసిన్ తలనొప్పిని తగ్గిస్తుంది — చప్పున
2. అనాసిన్ అలసటను తీసివేస్తుంది — చప్పున
3. అనాసిన్ ఉదాసీనతను పారదోలుతుంది — చప్పున
4. అనాసిన్ నరాల బిగువును సడలిస్తుంది — చప్పున

ఇందుకు కారణం, డాక్టరిచ్చిన ప్రిస్క్రిప్షనువలె అనాసిన్‌లో ఔషధాలు కలిపి ఉన్నాయి. భారతదేశంలో ఇతర ప